
మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
www.manamepaper.com ఋధవారం | 10 | జూన్ | 2026 | పేజీలు : 16



# బాలికపై లైంగిక దాడి

## భవనంపై నుండి తోసేసిన దుండగుడు

## ఆలస్యంగా వెలుగులోకి ఘటన – నిందితుడి అరెస్టు

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మంలో జరిగిన దారుణం ఆలస్యంగా వెలుగు చూసింది. 12 ఏళ్ల బాలికపై ఓ దుండగుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం...ఖమ్మంలోని రాపర్తి నగర్‌లో ఓ ఆపార్టమెంట్ వద్ద ఓ కుటుంబం కాపలా ఉంటోంది. ఈ నెల 6న వారి 12 ఏళ్ల బాలికపై అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. భయపడిన బాలిక కేకలు వేయడంతో అపార్ట్‌మెంట్‌పై నుండి కిందికి తోసేశాడు. దీంతో బాలిక వెన్నుముక, పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయి. బాలికను తల్లిదండ్రులు ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**స్పందించిన మంత్రి పొంగులేటి**

లైంగిక దాడిపై మంత్రి పొంగులేటి స్పందించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తామన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ప్రజా నమ్మకమే ప్రభుత్వ బలం

- ప్రజాదర్బార్‌లో 24 వేల పైచిలుకు దరఖాస్తులు
- ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం...
- మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, జూన్ 9(మనం బ్యూరో):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

**14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం.. 24 వేలకు పైగా దరఖాస్తులు**

పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

– భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్లోడ్కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను 2లో..

## రైతులకు మరింత చేరువగా

# సహకార బ్యాంకింగ్ సేవలు...

## మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఏదులాపురం మునిసిపల్ పరిధిలో డిసిసిబి కరుణగిరి నూతన శాఖ ప్రారంభం

**ఖమ్మం, జూన్ 9(మనం బ్యూరో):** రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు 2లో..





## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

వివరాలు 11లో.

# ముందు పాపను కాపాడుకుందాం.. నేనున్నా!

**– ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన**
**– బాధితురాలికి నిమ్స్ లో అత్యున్నత వైద్యం..**
**– నిందితుడికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక**

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

**– బాధితులకు పూర్తి అండ..**

విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. 'ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి.. నేనున్నా' అని ధైర్యం చెప్పారు. బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

# ఘనంగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు






**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** తెలంగాణ మాదిగ హక్కుల దండోర టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో త్రీ టౌన్ లో వారి ఇంటి వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కొరిపల్లి శ్రీనివాస్కి స్వీట్లు తినిపించి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు ఫోన్ ధౌన్ వన్ రవి నాయక్, సిపిఐ పార్టీ నాయకులు ఖాదర్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, దుబాసి శ్రీను, రైల్వే ఉద్యోగి కుక్కల శ్రీనివాసరావు, బంక రవి కుమార్ గోపిరాజు భాస్కర్ రాజారత్నం కార్పెంటర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాణాల వీరబ్రహ్మాచారి విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ తాళ్లూరు నాగమణి బహుజన యుద్ధనౌక పమ్మి రవి ప్రజా గాయకులు బొమ్మెర ముత్యం నాగేశ్వరరావు 32వ డివిజన్ నాయకులు పార్టీ ఎస్సీ సెల్ నగరనాయకులు తోళ్ళ రాకేష్ జొన్నలగడ్డ ప్రభు రామ్ నంబర్ల వెంకట కర్ణ బాకీ ఉపేందర్ జంగం ప్రభాకర్ నైన్ ఆరపు ప్రసాద్ గోపి మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. సమాజ సేవ, సామాజిక న్యాయం సాధనలో డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.

# బాలికపై అమానుషం

**నిందితుడిని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలి**
**బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్**



**ఖమ్మం,జూన్ 09(మనం న్యూస్):** ఖమ్మం రాపర్తి నగర్లోని జీ ఫ్రైడ్ అపార్ట్మెంట్లో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ అత్యాచారం, హత్యాయత్నం ఘటనను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని, ఆమె తల్లిదండ్రులను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పరామర్శించారు. ఈ హృదయ విదారక ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అపార్ట్మెంట్లో రెండో అంతస్తులో నివాసం ఉంటున్న 42 ఏళ్ల మహ్మద్ గౌస్ పాషా అనే మృగాడు 12 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడని తెలిపారు. బాలిక ప్రతిఘటించడంతో కిరాతకంగా అపార్ట్మెంట్ పైనుంచి కిందకు తోసేశాడని, దీంతో ఆ పసిపాప రెండు చేతులు, వెన్నెముక విరిగిపోయి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నిందితుడిపై పోలీసులు కేవలం పోక్సో కేసు మాత్రమే నమోదు చేసి, అతనికి రక్షణ కల్పిస్తున్నారని కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆరోపించారు.ఇలాంటి మృగాలకు, మూర్ఖులకు చట్టపరమైన సాధారణ శిక్షలు ఏమాత్రం సరిపోవని, నిందితుడిని తక్షణమే బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ చిన్నారికి మెరుగైన, అత్యవసర వైద్యం అందించడం కోసం తక్షణమే ఆమెను హైదరాబాద్కు తరలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ సంపూర్ణ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన భరోసా ఇచ్చారు. నెల్లూరి వెంట జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి వీరభద్రం, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పమ్మి అనిత, మంద సరస్వతి, శ్రీరామనని మణి, పని కుమారి, నాగమణి, స్వర్ణ, మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ, జిల్లా కోశాధికారి కొణతం లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నలమాస్ శ్రీను, శాసనాల సాయిరాం, వాకగాని రామకృష్ణ, గోనెల శివ ఉన్నారు.

# ప్రజా నమ్మకమే ప్రభుత్వ బలం

(మొదటి పేజీ తరువాయి)

గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**– ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు**

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి) గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

**– నిర్ణీత కాలపరిమితి లోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు**

ప్రజా దర్బార్లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించి రాబోయే కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**– ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయాలను తిప్పికొట్టిన ఓటర్లు**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజాప్రతినిధులు, పదేళ్లు దొరపాలన సాగించిన మాజీ మంత్రులు రాజకీయ దురుద్దేశంతో, స్వలాభం కోసం ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని, వారి మాటల్లో ఎలాంటి నిజం లేదని మంత్రి కొట్టిపారేశారు. ప్రతిపక్షాలు చేసే విమర్శల్లో ప్రజలకు ఉపయోగపడే న్యాయమైన అంశాలు ఉంటే పంతాలకు పోకుండా సానుకూలంగా తీసుకుని తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్కు వచ్చిన వారు కేవలం కాంగ్రెస్ శ్రేణులు మాత్రమే కాదని, అన్ని పార్టీలకు చెందిన పేద ప్రజలు ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో వచ్చారని మంత్రి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ ప్రభుత్వం ఖచ్చితంగా మా సమస్యలు తీరుస్తుందనే అచంచల విశ్వాసం ప్రజల్లో కనిపించిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికలు.. ఏవైనా సరే ఓటరు స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలకు మరింత చేరువగా...

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# బాలికపై జరిగిన దారుణాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

### నిందితుడిని కఠినంగా శిక్షించాల్సిందే...
### – బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు డిమాండ్



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో బాలికపై గౌస్ అనే వ్యక్తి అత్యంత పాశవికంగా, దుర్మార్గంగా జరిపిన దాడిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను చేసిన తప్పు ఎక్కడ బయటపడుతుందో అనే భయంతో సదరు బాలికను మూడు అంతస్తుల మేడపై నుంచి కిందకు తోసి, చంపాలని చూసిన ఘటన అత్యంత అమానుషమైనదని ఆయన మండిపడ్డారు. ఈ ఘటన సమాజంలో చట్టాలన్నా, వ్యవస్థలన్నా క్రిమినల్స్ కి ఎంత నిర్లక్ష్యం ఉందో స్పష్టం చేస్తోందని, ఏ తప్పు చేసినా తప్పించుకోవచ్చు అనే నమ్మకంతోనే ఇలాంటి చర్యలకు ఒడిగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణం జరిగి రోజులు గడుస్తున్నా, సదరు బాలిక కోమాలోకి వెళ్లి నిన్ననే స్పృహలోకి వచ్చి నిజాలు చెప్పినా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీస స్పందన లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఒక్క నాయకుడు కూడా ఇప్పటివరకు ఆ బాధితురాలిని పరామర్శించకపోవడం వారి ఉదాసీనతకు నిదర్శనమన్నారు. ముస్లింల ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఘోరాలపై మౌనం వహిస్తోందని, వారి నరనరాల్లో ఈ ఓటు బ్యాంకు బుజ్జగింపు రాజకీయాలే నిండి ఉన్నాయని ఈ ఘటనతో స్పష్టమవు తోందన్నారు. కనీసం ఒక ప్రకటన ఇచ్చే ధైర్యం లేని ఈ మంత్రులు పిరికిపందల్లా వ్యవహరిస్తోన్నారని దేవకి వాసుదేవ రావు ధ్వజమెత్తారు. బాధితురాలైన ఆ చిన్నారికి తక్షణమే పూర్తి చట్టపరమైన న్యాయం జరగాలి.మెరుగైన వైద్యం కోసం అవసరమైతే వెంటనే హైదరాబాద్ తరలించి ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన చికిత్స అందించాలి. నిందితుడు మహమ్మద్ గౌస్ కి చట్టపరంగా కఠినాతి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తీర్చేదెన్నడు?

### –జిపిఎఫ్ బకాయిలు రాని పెన్షనర్లు –పెన్షనర్లకు ఉద్యోగ విరమణ బకాయిలు ఏవి?

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** సమస్యలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సతమతమవుతున్నారని, వాటిని సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జీపిఏటి) రాష్ట్ర కార్యదర్శి వి. మేరి ఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం కృషిభవన్ లో ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వైద్యశాలల ఎంపిక జరగకుండా, ఈహెచ్ఎస్ విధి విధానాలు లేకుండా పెన్షనర్లకు సమాచారం లేకుండా ప్రీమియం మినహాయింపు చేయటం శోచనీయమని, రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి పెన్షనర్ల మానసిక ఆందోళనకు పరిష్కారం చూపాలని కోరారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని, వందలాది మంది పెన్షనర్లకు జిపిఎఫ్ బకాయిలు ఇప్పటికి జమ కాలేదని, సత్వరమే బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బకాయిపడ్డ ఐదు విడతల కరువుభత్యం మంజూరు చేయాలని, డిఏ బకాయిలు పెన్షనర్లకు ఏకమొత్తంగా చెల్లించాలని, పిఆర్సిని సత్వరం అమలు చేయాలని కోరారు. పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు కేంద్ర ప్రభుత్వం దఫదఫాలుగా పెంచుతున్నదని, దీని ఫలితంగా పెన్షనర్లు మధ్యతరగతి ప్రజానీకం, కార్మికులు, కర్షకులు సతమతమవుతున్నారని, అధిక ధరల భారం పట్ల పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారని ఎస్జిపిఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ తెలిపారు. సమావేశం ముందుగా పెన్షనర్లు



ప్రముఖ అధ్యాపకులు బివిరామారావు, కొసరాజు రామకృష్ణయ్య, కాలం వీరభద్రరావు, చావా శ్రీహరి మరణంతో పాటు విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రమాద మృతులకు, దేశ వ్యాపితంగా వడగాడ్పు మృతులకు, ఢిల్లీ అగ్నిప్రమాదం, పడవ ప్రమాదం లో మరణించిన వారికి మౌనం పాటించి, నివాళులు అర్పించింది. సమావేశంలో సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, చీదిరాల వెంకటేశ్వర్లు, వీరభద్రరావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగాలేదని, పెన్షనర్లు చైతన్యవంతంగా ఉండాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి, కార్యదర్శులు ప్రసాదరావు, నాగప్రసాద్, సుధాకర్, రామనాథం, హుస్సేన్, కార్యకర్తలు శివకుమార్, దేవప్రసాద్, ఆదినారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ ముట్టడి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రో సహా నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ను ముట్టడిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మంగళవారం సిపిఐ జిల్లా సమితి పక్షాన ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు బతకలేని పరిస్థితి –నెలకొందన్నారు. సంపన్నులు కార్పొరేట్ వర్గాలను రక్షిస్తూ సామాన్యులపై భారాలు మోపుతుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రుణమాఫీ అంటూ హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని రైతు భరోసాకు ఎగనామం పెడుతున్నారని సురేష్ తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణ లక్ష్మి క్రింద తులం బంగారం తక్షణం అమల్లోకి తీసుకు రావాలని, వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనగోలు చేసి త్వరితగతిన రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ముట్టడి జరుగుతుందన్నారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు.

# లైంగిక దాడికి పాల్పడిన గౌస్‌ను కఠినంగా శిక్షించాలి

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో గత మూడు రోజుల క్రితం అపార్ట్మెంట్ వాచ్మెన్ కుటుంబానికి చెందిన బాలికపై లైంగిక దాడి చేసి ముడంతస్తులపై నుంచి కిందకు పడేసి హత్యాయత్నానికి పాల్పడ్డ గౌస్ ను కఠినంగా శిక్షించాలని రజక సంఘం జిల్లా నాయకులు జక్కుల లక్ష్మయ్య, రేగళ్ల సీతారాములు జక్కుల వెంకటరమణ ఒక ప్రకటన లో డిమాండ్ చేసారు. ఆ బాలికకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేసారు. ఆ బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అపార్ట్మెంట్లలో వాచ్మెన్ల కు రక్షణ కల్పించాలని, రజకుల రక్షణకు చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

# అన్నం సేవా ఫౌండేషన్‌లో పండ్లు పంపిణీ



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నారపోగు సుదర్శన్, భారతి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మానవతా దృక్పథంతో అన్నం సేవా ఫౌండేషన్ కు పండ్లను అందజేశారు. అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అన్నం సేవా ఫౌండేషన్లో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ, తమ వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# తోట రామారావు నివాళి



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ సారధి నగర్, జూబ్లీ పుర స్థిర నివాసితులు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి చిట్టిప్రోలు కేశవులు, ఆటో డ్రైవర్ లక్కం ప్రసాద్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. సమాచారం అందుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు వారి పార్థివ దేహాలకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. రోజువారి ఆటో సంపాదనతో జీవనం సాగిస్తున్న లక్కం ప్రసాద్ కుటుంబానికి మానవీయ దృక్పథంతో దహన సంస్కరణ నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, చింటూ, వేల్పుల శ్రీను, శ్రీను, శ్రీనాథ్, సాయిరాం, నరసయ్య, రాము, వేణు, నవీన్, శేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్, ప్రైవేట్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి

### జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం జిల్లాలో నడుస్తున్న స్కూల్ బస్సులు, ప్రైవేట్ బస్సులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ – సీఐటీయూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థులు, సాధారణ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని కోరారు . వాహనాల బ్రేకులు , టైర్లు , అత్యవసర ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్టింగ్విషర్, బీమా పత్రాలు, అనుమతులు, ఇతర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జరుపుల ప్రమీల, మధు, టి. రాంబాబు, ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ – సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ , నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## సిపిఐ నాయకులు మాజీ సర్పంచ్ ఉడుగు పాపయ్యకు ఘన నివాళి



**తిరుమలాయపాలెం జూన్ 9 (మనం న్యూస్)** మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉడుగు పాపయ్య అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆయన భౌతిక కాయంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉడుగు పాపయ్య సిపిఐ పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన మృతి చెందడం సిపిఐ పార్టీ కి తీరనిలోటని అన్నారు. పాపయ్య ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ,సిపిఐ సీనియర్ నాయకులు చావా వెంకట్రావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ నంబూరు శేషు గద్దల మన్మధరావు పొట్ల ఉపేందర్ గంట కృష్ణ గుగ్గిళ్ళ అశోక్ మాజీ వైస్ ఎంపీపీ కమలమ్మ మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్, గుగ్గిల అంబేద్కర్, సిరి గద్దె ఉపేందర్, తదితరులు నివాళులర్పించారు.



## ధరల పెంపుకు నిరసనగా కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**తిరుమలాయపాలెం జూన్ 9 (మనం న్యూస్)** కేంద్రంలో ఉన్న బిజెపి పాలనలో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి పై పెను భారం మోపిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూన్ 10వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ ధరలను పెంచి సామాన్య ప్రజలపై పెనుబారం మోపుతున్నారని ఆయన అన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికరణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రుణమాఫీ పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలకు నివాస గృహాలకు ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన మొక్కజొన్నల నగదును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న ఖమ్మం కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ చావా వెంకట్రావు మాజీ వైస్ ఎంపీపీ కమలమ్మ మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్

### మంత్రులు పొంగులేటి, తుమ్మల



**నేలకొండపల్లి, జూన్ 9 (మనం న్యూస్) :** రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని చెరువుమాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిసిసిబి బ్రాంచిని మంగళవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సీపీ సునీల్ దత్‌లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ....ప్రైవేట్, కమర్షియల్ బ్యాంకులతో పోటీగా డీసీసీబీ శాఖలు ఆధునిక ఆర్థిక సేవలు అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ. 5 కోట్ల లాభాలను ఆర్జించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీ తా రా ప ు ు ల ు,



చెరువుమాదారం సర్పంచ్ అమరగాని ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు, పిఏసిఎస్ చైర్మన్ బాలాజీ, సర్పంచులు బోయిన వేణు, శివాజీ, కుక్కల నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలపై భారం మోపడం బీజేపీ ప్రభుత్వ అసమర్థతే

### ఉజ్వల గ్యాస్ లను యధావిధిగా ఇవ్వాలి

### ప్రగతిశీల మహిళా సంఘం కార్యదర్శి శిరోమణి



**తిరుమలాయపాలెం జూన్ 9 (మనం న్యూస్)** కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం సామాన్యులపై ధరల భారాన్ని, మరోవైపు పన్నుల భారాన్ని మోపి జేబులు కొల్లగొడుతుందని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్ శిరోమణి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక దఫాలుగా పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని ఈరోజు మంగళవారం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకట్ నారాయణ భవనంలో గొడుగు ముత్తమ్మ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శిరోమణి పాల్గొని మాట్లాడుతూ.. గృహ వినియోగ యల్.పీ.జీ సిలిండర్లపై రూ.29, రూ,,లు పెంచడం పేదల జీవితాలపై ఆర్థిక దాడి చేయడమేనని అన్నారు. యుద్ధాల పేరుతో నిత్యావసర ధరలు పెంచుకుంటూ పోతే, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితి కుదేలవుతుందని మండిపడ్డారు. సామ్రాజ్యవాద, పెట్టుబడి దేశాలు ప్రపంచ మార్కెట్ విస్తరణ కోసం, అయిల్ నిక్షేపాలు, కనిజ, సహజ వనరుల దోపిడి కోసం చిన్నదేశాలపై అత్యంత క్రూరంగా వైమానిక దాడులు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం చేస్తుంటే భారత ప్రధాని యుద్ధాల నివారణపై నోరువిప్పక పోవడం అసమర్థతకు నిదర్శనం అన్నారు. సామ్రాజ్య వాద దేశాల మధ్య యుద్ధాల ప్రభావం ఆర్థిక వ్యవస్థను విధ్వాంసం చేస్తుందని, పకృతి సహజ వనరులను కోల్పోతామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పన్నెండేళ్లలో ఇప్పటికే అనేకసార్లు గ్యాస్, ఆయిల్ ధరలు పెంచిందని మండిపడ్డారు. మళ్ళీ వినియోగదారులపై అధికంగా గ్యాస్ ధరలు పెంచుతున్నారని అన్నారు. దేశ ప్రజలపై అధిక భారాలను మోపాలనే మోడీ ప్రభుత్వ ఆలోచనను వెనక్కి తీసుకొని పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు. హిందువుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి దేశంలో ఉన్నా 80%మంది హిందువులను లూటి చేస్తుందని అన్నారు. ఉజ్వల గ్యాస్ లను యధావిధి గానే సంవత్సరానికి 9 కనెక్షన్ ఇవ్వాలని కోత విధించడానికి విరమించుకోవాలని. దేశభక్తి అంటే ప్రజల ఆస్తులను లూటి చేయడం కాదని, ప్రజల ఆర్థిక అభివృద్ధిని సాధించడం అని శిరోమణి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఓ. డబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన. బందెల లలిత. కుంబజడ భారతమ్మ. సొంటి సుగుణ. గౌని పద్మ. పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ ఉద్యోగాలకు మొత్తం దరఖాస్తులు 246

### దరఖాస్తుల పరిశీలన అనంతరం నియామకాలు

### మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు

**నేలకొండపల్లి, జూన్ 9 (మనం న్యూస్) :** ప్రభుత్వం నేలకొండపల్లి మండలానికి నూతనంగా మంజూరు చేసిన 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్, ఆయా ఉద్యోగాల నియామకానికి మండల వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల నుండి మొత్తం 246 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాయగూడెం ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ ఉద్యోగానికి 19 దరఖాస్తులు, ఆయా పోస్టుకు 12 మంది అభ్యర్థులు, చెరువుమాదారంలో ఇన్స్టెక్టర్కు 28, ఆయాకు 11, పైనంపల్లిలో ఇన్స్ట్రక్చర్కు 22, ఆయాకు 10, సింగారెడ్డిపాలెంలో ఇన్స్ట్రక్చర్కు 64, ఆయాకు 27, భైరవునిపల్లిలో ఇన్స్టెక్టర్కు 15, ఆయాకు 5, నాచేపల్లిలో ఇన్స్ట్రక్టర్ కు 19, ఆయాకు 14 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్, ఆయాల నియామకానికి ఈనెల ఆరవ తేదీన తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు 8, 9 తేదీలను కేటాయించగా మండల వ్యాప్తంగా మంజూరైన రాయిగూడెం, చెరువుమాదారం, పైనంపల్లి భైరవునిపల్లి నాచేపల్లి సింగారెడ్డి పాలెం పాఠశాలలకు ఇన్స్టెక్టర్ ఉద్యోగాలకు 167 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఆయా పోస్టులకు 79 మంది అభ్యర్థుల నుండి దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఈనెల 10న మండల ఎంపిక కమిటీ ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ ఆధ్వర్యంలో దరఖాస్తుల పరిశీలన ఉంటుందన్నారు. 11వ తేదీన ఆర్డిఓ లేదా సబ్ కలెక్టర్ ఎంపిక కమిటీ ద్వారా దరఖాస్తుల పరిశీలన అనంతరం అదే రోజు ఎంపిక జాబితాను జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష ఖమ్మం వారికి అందజేస్తారన్నారు. ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదిక మాత్రమే నిర్వహించబడతాయని తెలిపారు.

# గాంధీ చౌక్ ను సుందరవనంగా తీర్చిదిద్దుతాం

## మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

## ఫలించిన కౌన్సిలర్ మాదినేని సునీత కృషి

**వైరా, జూన్ 09 (మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం ప్రాంగణం రూపురేఖలు మార్చటానికి రంగం సిద్ధమైందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. గాంధీ చౌక్ లో జరుగుతున్న పనులను మంగళవారం . వైరా ఎస్సై పుష్పాల రామారావు, మురళీకృష్ణా ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కౌన్సిలర్ మాదినేని సునీత లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ విగ్రహం పూర్తిస్థాయిలో ఒక మోడల్ గార్డెన్ గా తయారుచేసి గేట్లు పెట్టి ఆహ్లాదకరమైన వాతావరణ అందించడమే ధ్యేయంగా చేయడం జరుగుతుందన్నారు. గాంధీ విగ్రహ ప్రాంగణం అభివృద్ధి కౌన్సిలర్ మాదినేని సునీత విజ్ఞప్తి మేరకు వైరాలో సుందర వనంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా గాంధీ విగ్రహం



ప్రాంగణం ముస్తాబు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా తెలిపారు .ఈ కార్యక్రమంలో వైరా ఎస్సై పుష్పాల రామారావు, మున్సిపల్ కమిషనర్ ఎం రామచంద్రరావు,కాంగ్రెస్ హెల్త్ అండ్ మెడికల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ,మాదినేని దుర్గాప్రసాద్, మిట్టపల్లి కిరణ్ కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి:

## మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టూరి వెంకన్న, తోటకూరి రాజశేఖర్...

**కూసుమంచి, జూన్ 9 (మనం న్యూస్) :** ఈనెల 10వ తేదీన ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టూరి వెంకన్న, తోటకూరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ...ఈ మహా సభలకు ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి .వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని, ఉపాధి హామీ కార్మికుల హక్కుల కోసం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను రద్దు చేయాలని,




వ్యవసాయ కార్మికుల కోసం, చిన్న సన్న కారు రైతాంగం కోసం మరెన్నో పోరాటాలు నిర్వహించిన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని తెలియజేశారు.ఈ జిల్లా మహాసభలకు ప్రజలు, వ్యవసాయ కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శీలం గురుమూర్తి, కందుల బాబు,హరిలాల్, గుగులోత్ నాగేశ్వరరావు, ఉపేందర్, ప్రసాద్, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

## టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై స్పందించిన మంత్రి

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందిన వారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, వారిపై ఆర్థిక భారం పడకుండా ఫీజులో రాయితీ కల్పించాలని యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ఈ మేరకు స్పందించిన మంత్రి పొంగులేటి ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా



ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెంద్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రయివేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

## డిఐఈఓకు టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్- 2843) జిల్లా నేతల వినతి

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 సంవత్సరానికి గాను ఫీజుల్లో 50% రాయితీ కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్(హెచ్- 2843) ఆధ్వర్యంలో డిఐఈఓకు మంగళవారం వినతిపత్రం అందచేశారు. 50%శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో/సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. దీనికి డిఐఈఓ రవి బాబు స్పందించి 50% రాయితీ సర్కులేషన్ వెంటనే జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్ల రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, మామిడాల కిరణ్, వంగపుంగమ గౌడ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజెఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, ఎలిసెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**కొణిజర్ల, జూన్ 9(మనం న్యూస్)** కొణిజర్ల మండల రైతులకు పచ్చిరొట్ట సాగును ప్రోత్సహించేందుకు జీలుగా, జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 8 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.విత్తనాలు పొందేందుకు రైతులు తమ పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. మొదటి ప్రాధాన్యతగా సంబంధిత రైతు స్వయంగా హాజరు కావాలని పేర్కొన్నారు.కొణిజర్ల, మలుపల్లి, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన రైతులతో పాటు మునగాల, లింగగూడెం, గోపవరం, కాచవరం, ఎతనకుంట, కొందావనమాల గ్రామాల రైతులకు భాసవాపురం రైతు వేదిక వద్ద కూపన్లు పంపిణీ చేయనున్నారు.గుబ్బగుర్తి, పల్లిపాడు క్లస్టర్లకు చెందిన రైతులకు గుబ్బగుర్తి రైతు వేదికలో కూపన్లు అందజేయనున్నారు.విత్తనాలు ఏఆర్ఎస్కే గుబ్బగుర్తి కేంద్రం ద్వారా పంపిణీ చేయనున్నారు. తనికెళ్ల క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు తనికెళ్ల రైతు వేదికలో కూపన్లు ఇవ్వనున్నారు. సబ్సిడీ అనంతరం రైతులు చెల్లించాల్సిన ధరలు జీలుగా 30 కిలోలకు రూ.2,452.50, జనుము 40 కిలోలకు రూ.3,110గా నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి : రజక వృత్తిదారుల సంఘం

**కొణిజర్ల, జూన్ 9(మనం న్యూస్)** ఖమ్మం నగరంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలికకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే హైదరాబాద్కు తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## చింతకాని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి నూతన కమిటీ నియామకం

**చింతకాని జూన్ 09, మనం న్యూస్ చింతకాని :** చింతకాని గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి, పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నూతన ఆలయ కమిటీని నియమించింది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచనలతో ఆలయ కమిటీ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. మండల కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహం, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మసీద్ సహకారంతో ఈ కమిటీ ఏర్పాటు జరిగినట్లు తెలిపారు. నూతన కమిటీ చైర్మన్గా ఎండపల్లి శ్రీనివాసరావును నియమించగా, ధర్మకర్తలుగా కొమ్మినేని రామారావు, బండి తిరపయ్య, పెద్దగౌండ్ల వెంకటనారాయణ, తూము బిక్షం, పగిడిపల్లి నవత, కోదవ కంటికంటి రాంబాబులను నియమించారు. ఈ నియామకాల పట్ల గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోక్సో కేసు నిందితున్ని కఠినంగా శిక్షించాలి : ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి భవనం పై నుంచి క్రిందకు నెట్టి హత్య చేయాలని ప్రయత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఎడబ్ల్యూ) డిమాండ్ చేసింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని వారు కోరారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు పోటు కళావతి, జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ, జిల్లా నాయకురాలు తాటి నిర్మల తదితర మహిళా సమాఖ్య బృందం మంగళవారం చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించారు. అత్యున్నత వైద్య సేవలు అందించాలని కోరుతూ బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య బాధ్యులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో లైంగిక దాడులు, వేధింపులు, అత్యాచార యత్నాలు పెరుగుతున్నాయన్నారు. అభం శుభం తెలియని మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే గాక హత్య చేయాలని ప్రయత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా బాలికకు సత్వర న్యాయం జరిగేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 50 -లక్షల పరిహారం అందించడంతో పాటు ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని వారు కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితున్ని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## టీటీడీకి యువనేత వేజండ్ల రూ. 10,00,116 విరాళం

**ఎర్రుపాలెం, జూన్ 9 (మనం న్యూస్) :** జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం నకు రూ. 10,00,116 /ల విరాళాలాన్ని అందించారు. ఈ మేరకు విరాళం డిమాండ్ డ్రాఫ్ట్ ను తిరుమలలోని డిప్యూటీ ఎక్స్ క్యూటివ్ అధికారి సిహెచ్ వెంకయ్య చౌదరి కి మంగళవారం ఆయన అందజేశారు అతి చిన్న వయస్సులో పెద్ద మొత్తంలో శ్రీవారికి విరాళం అందించడం పట్ల సాయి కుమార్ ను ఆయన అభినందించారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన రాజకీయనాయకులు పలువురికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు, తిరుమల పురోగతికి సహకరించిన వారి భవిష్యత్తుకు శ్రీవారి ఆశీస్సులు తప్పనిసరిగా ఉంటాయన్నారు. తిరుమలకు రూ. 10 లక్షలు ఆపైన విరాళం అందించిన దాతలకు సంవత్సరానికి 3 సార్లు ప్రత్యేక దర్శనానికి అవకాశం ఉంటుందని, శ్రీవారి శీఘ్ర దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక



సంఖ్యలో పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సాయి కుమార్ కు ఆయన శ్రీవారి ప్రత్యేక ప్రసాదంతో పాటు శేష వస్త్రాలను బహుకరించారు. ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక చైతన్యం కలిగిన సాయికుమార్ హైందవ ధార్మిక ప్రచారం,సనాతన ధర్మ ప్రచారం వంటి కార్యక్రమాలలో ముందుంటారు తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం ఆలయానికి కూడా ఇతోధికంగా ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడుకుంటేనే ఏదో ఒక రూపంలో ధర్మం మనల్ని కాపాడుతుందని,ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో ముందుకుసాగితే వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తిరుమల లాంటి మహిమాన్వితమైన ఆలయానికి విరాళమివ్వడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సాయికుమార్ తెలిపారు.

## మధిర మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి ఆర్. సంతోష్ కుమార్

**మధిర, జూన్ 9 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ఆర్ సంతోష్ కుమార్ మంగళవారం మధిర వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారిని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసాపురం వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, మార్కెట్ కార్యకలాపాలు మరియు భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి మార్కెట్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.



## మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**చింతకాని, జూన్ 9 (మనం న్యూస్) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిపార్సుతో మంజూరైన జగన్నాధపురం రైతు వేదిక నుండి మత్కేపల్లి-- పందిళ్ళపల్లి పీఆర్ రోడ్డు వరకు వయా నూతన వ్యవసాయ మార్కెట్ రూ. 4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బిట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన జంగిల్ క్లియరెన్స్ పనులను మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే పునాది అని . ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది అని అలాగే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరమై ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరు స్వప్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ కాంగ్




## చింతకాని ఎస్ఐ బదిలీ- నూతన ఎస్సైగా నరేష్ నియామకం

**చింతకాని, జూన్ 9 (మనం న్యూస్) :** చింతకాని ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వీరేందర్ బదిలీ అయ్యారు వారి స్థానంలో రఘునాధపాలెంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై నరేష్ నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన ఎస్సై నరేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నరసింహస్వామి గుడి దగ్గర నుండి సింహాద్రి అప్పన్న స్వామి పేట చెరువు వరకు గ్రావెల్

**ఎర్రుపాలెం జూన్ 9 (మనం న్యూస్) :** మండల పరిధిలో మామునూరు గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి గుడి దగ్గర నుండి సింహాద్రి అప్పన్న స్వామి గుడి వరకు గ్రావెల్ వేయటం జరిగింది ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మామునూరు గ్రామ సర్పంచ్ షేక్ పెద్దబాబు సాహెబ్ ఉప సర్పంచ్ మారబత్తుల స్వామి ఆదిలక్ష్మి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి గారు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంగేపు కృష్ణయ్య గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది



## ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందిస్తున్న భట్టి విక్రమార్క

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్

**మధిర, జూన్ 9 (మనం న్యూస్) :** మధిర మండలంలోని అల్లినగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్యదేవర హనుమంతరావు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు చేపడుతోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధికి భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ



కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ బలోపేతమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ చైర్మన్ సంపసాల గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు రేళ్ల సీతయ్య, వాసిరెడ్డి సుబ్బారావు, మర్రి నాగేశ్వరరావు, కుర్ర వెంకటేశ్వర్లు, కుర్ర శీను, కమకం నరసింహారావు, కుర్ర గోపాలరావు, బోసి నరసింహారావు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకం విజయవంతానికి సమన్వయ సమావేశం

**ఎర్రుపాలెం, జూన్ 9 (మనం న్యూస్) :** జమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఈ నెల 29 నుండి జూలై 3 వరకు జరగనున్న ఆలయ జీర్ణోదరణ ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేక కార్యక్రమాలు విజయవంతం పై గ్రామస్తులు భక్తులతో, దాతలతో ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు ఆలయ ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ప్రత్యేక సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ శ్రీ



పరాభవనామ సంవత్సరం జేష్ఠ పౌర్ణమి సోమవారం 29 నుండి శ్రీ శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామి ఆశీస్సులతో ఆలయంలో మహా కుంభాభిషేక కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించి 50 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఈ మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలివేలుమంగా పద్మావతి శివాలయం నందు ఉన్న ధ్వజస్తంభములు శిథిలావస్థకు చేరడంతో వాటి స్థానంలో నూతన ధ్వజస్తంభ నిర్మాణం చేయుచున్నట్లు తెలిపారు

## ఓటర్ మ్యాపింగ్ సర్వే పరిశీలన

**చింతకానీ 9 మనం న్యూస్ చింతకాని :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ మ్యాపింగ్ సర్వే ప్రక్రియను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, బీఎల్ఏలు, జోన్ ఇన్చార్జులు రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ విధానం, ఓటర్ల వివరాల నమోదు, మ్యాపింగ్ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితాలు తప్పులు లేకుండా, ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గోపి యాదవ్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అందువల్ల ఓటర్ జాబితాల ఖచ్చితత్వానికి ఓటర్ మ్యాపింగ్ సర్వే ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉప సర్పంచ్ గాదె రామారావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు



తూము అంజయ్య, జోనల్ ఇన్చార్జ్ ఆలస్యం బసవయ్య, ఎస్కే కాసిం, తూము కోటేశ్వరావు, టి. యాదయ్య, కే. సీతారామయ్య, సీహెచ్. సత్యం, కొర్లపాటి అంజయ్య, బి. చిన్నపుల్లయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇవ్వండి

**ప్రాథమిక విద్యకు కాదు ఉన్నత విద్యకు ఖర్చు చేయండి**

**పాఠశాల మౌలిక వసతులకు సహకరిస్తా**

**నాణ్యమైన ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకుందాం**

**బడిబాట కార్యక్రమంలో భాగస్వామ్యమైన గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు**



**కల్లూరు జూన్ 9( మనం న్యూస్):** మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం పాల్గొని ప్రభుత్వ విద్యాభివృద్ధికి, ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ మంగళవారం మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో చేరండి. పాఠశాల మౌలిక వసతులకు సహకరిస్తానని విద్యాశాఖ అధికారి సమక్షంలో పిల్లల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల చదువుకు సందర్భాన్ని బట్టి ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని కానీ ప్రాథమిక విద్యకు కాకుండా ఉన్నత, సాంకేతిక విద్యకు ఖర్చు చేస్తే పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులు ఉంటారని అందువల్ల నాణ్యమైన విద్యను అందించగలరని ప్రజలు అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాలలో ఏదైనా మౌలిక వసతులు అవసరముంటే తన వంతు సహకారం అందించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటానని అన్నారు. ఈ క్రమంలో పిల్లల విద్యకు ఎటువంటి అడ్డంకులు ఎదురవ్వకుండా చూసుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకునే మనము ప్రభుత్వ పాఠశాలను విస్మరించటం సరైనది కాదని అన్నారు. గ్రామంలో అందరూ సహకరిస్తేనే ఏ వ్యవస్థ అయినా సక్రమంగా కొనసాగుతుందని ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, గ్రామస్తులు, పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కండక్టర్ మారేశ్వరరావు నిజాయితీ

**ప్రయాణికుడు పోగొట్టుకున్న 50 తులాల వెండి తిరిగి అప్పగించిన వైనం**



**కల్లూరు, జూన్ 9 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినగర్ కి చెందిన ఆర్టీసీ కండక్టర్ నల్లగట్ల మారేశ్వరరావు ప్రయాణికుడు పోగొట్టుకున్న యాభై తులాల వెండి బ్యాగును తిరిగి ప్రయాణికునికి అప్పగించి నిజాయితీని ప్రదర్శించడంతో విషయం తెలిసిన స్థానికులు అభినందనలు తెలిపారు. సత్తుపల్లి డిపో కండక్టర్ నల్లగట్ల మారేశ్వరరావు(ఇ 826983)మంగళవారం సత్తుపల్లి డిపో నుండి ఖమ్మం వెళుతున్న టి ఎస్ 04 యు డి 1107 బస్సులో సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రయాణం చేస్తున్న కొండేటి అజయ్ కుమార్ తన వద్ద ఉన్న బ్యాగును మర్చిపోయి ఖమ్మం కొత్త బస్టాండ్ లో దిగి వెళ్లిపోయాడు. బ్యాగు మరిచిపోయిన విషయాన్ని గమనించి ఖమ్మం కంట్రోల్ పాయింట్ వద్ద ఉన్న సత్తుపల్లి డిపో కి చెందిన వేణుని సంప్రదించగా సదరు కండక్టర్ కి సమాచారం చేరవేయడంతో బ్యాగు తన వద్దనే ఉన్నదని భయపడాల్సిన అవసరం లేదని కండక్టర్ మారేశ్వర రావు ప్రయాణికునికి తెలియజేయడం జరిగింది. సత్తుపల్లిలో ఉన్న కొండేటి అజయ్ కుమార్ తల్లి రమాదేవి వచ్చి తన వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో సెక్యూరిటీ కానిస్టేబుల్ సలీం, చార్ట్ కంట్రోలర్ చిన్నపరెడ్డి సమక్షంలో దొరికిన సొత్తును అప్పగించడం జరిగింది. తాను మర్చిపోయిన బ్యాగు అందులో ఉన్న వస్తువులు దొరుకుతాయని అనుకోలేదని సత్తుపల్లి డిపో కండక్టర్ మారేశ్వర్ రావు తన నిజాయితీతో బ్యాగు భద్రపరిచి తిరిగి అప్పగించడంతో ఆర్టీసీ యాజమాన్యానికి, సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణకి,కండక్టర్ మారేశ్వరరావు కు కొండేటి అజయ్ కుమార్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ఎర్రబోయిన వీరస్వామి మృతి పార్టీకి తీరం లోటు...

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు...**



**కూసుమంచి, జూన్ 9 (మనం న్యూస్) :** సిపిఎం సీనియర్ నాయకులు ఎర్రబోయిన వీరస్వామి(75) మృతి ఈ ప్రాంతంలో పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన ఎర్రబోయిన వీరస్వామి అనారోగ్య కారణాలతో సోమవారం హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మంగళవారం నేలపట్ల గ్రామానికి చేరుకొని వీరాస్వామి మృతదేహానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ తరఫున ఎన్నో పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల పక్షాన నిలబడి అనేక సందర్భాల్లో జైలు జీవితం కూడా గడిపిన చరిత్ర వీరాస్వామి ది .ఇలాంటి నాయకుడిని కోల్పోవడం ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఆయన స్ఫూర్తితోనే తన కుమారుడు ఎర్రబోయిన సురేష్ సిపిఎం మండల కమిటీ సభ్యులుగా ప్రస్తుతం కొనసాగుతున్నారని గుర్తు చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు, శీలం గురుమూర్తి, యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకన్న ,జవ్వాజి శీను, ఎస్.కె బాబు, కందుల బాబు,గోపె వెంకన్న, బాసు నాయక్, రాజేశ్వరపురం ఉపసర్పంచ్ రాసాల నవీన్, కనకయ్య, మాజీ సర్పంచ్ కిష్టయ్య, నేలపట్ల గ్రామ శాఖ సభ్యులు ,నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

మనం



## సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

# నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు షేక్ రంజాన్ బి**



**వేంసూరు, జూన్ 09 (మనం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసరాల ధరలు తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 10న ,బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యురాలు ఎస్కే.రంజాన్ బి కోరారు. సోమవారం వేంసూరులోని ఏకలవ్య నగర్ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ధరలు తగ్గించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.అసలే పేదలు బతకటం కష్టంగా ఉంటే ధరల మీద, ధరల పెంచుతూ మోడీ ప్రభుత్వం పేదలపై భారాలు మోపుటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పెరిగిన ధరలకు నిరసనగా నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో వేంసూరు శాఖ కార్యదర్శి ఎస్కె.లాల్ మహమ్మద్, వెంకటమ్మ, ఇట్టా వెంకటేశ్వరావు, సీతమ్మ, మరియమ్మ, జమలమ్మ,అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయండి

**నూతన మండల అధ్యక్షుడికి సూచించిన మంత్రి పొంగిలేటి**

**కల్లూరు జూన్ 9 (మనం న్యూస్) :** పార్టీ అభివృద్దే ప్రామాణికంగా అందర్నీ కలుపుకుంటూ సమన్వయంతో పనిచేయాలని మండల పరిధిలోని నారాయణపురం గ్రామపంచాయతీలో తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోట్రు అర్జున్ రావుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు కి దిశ, నిర్దేశాలతో పాటు పార్టీ బలోపేతానికి చేయవలసిన కార్యచరణ సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలతో వారి సలహాలు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సాధారణంగా గ్రూపు రాజకీయ వ్యవస్థకు అవకాశాలుంటాయని వాటిని ప్రోత్సహించకుండా వారందరినీ సమన్వయ పరుస్తూ వర్గ విభేదాలు లేకుండా పనిచేయాలన్నారు. పార్టీ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించటంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. తన పనితీరుతో అధిష్టానాన్ని మెప్పిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎంల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

**– సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్**



**కొత్తగూడెం టౌన్, జూన్ 9 (మనం న్యూస్) :** జిల్లాలోని పిహెచ్సీలలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం ల మూడు నెలల పెండింగ్ జీతాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ పిపి యూనిట్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఏఎన్ఎం లకు రావలసిన జీతాలు విడుదల చేయక ఏఎన్ఎంలు కుటుంబ పోషణకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర జీవితంలోనే వారి యూనిఫారాలు కూడా కొనుక్కోమని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే ఏఎన్ఎం లకు యూనిఫాం అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పని భద్రత లేదని వారికి పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యం కూడా సక్రమంగా అమలు కావట్లేదని ఆరోపించారు. అధికారులు వీరితో చాకిరి చేయించుకోవడమే తప్ప వారి జీతాల కోసం వారి భద్రత కోసం ఏమాత్రం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. మూడు నెలలుగా జీతాలు రాకపోయినా పట్టించుకోని జిల్లా అధికారులు పనిచేయాలంటూ ఏఎన్ఎంలపై తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని దీని వలన ఏఎన్ఎంలు మానసిక ఇబ్బందులకు కూడా గురవుతున్నారని ఆరోపించారు. జిల్లాలోని పిఎస్సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేసి వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు యూనిఫామ్ అలవెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి సోనియా అనిత శ్రీ సమ్మక్క భవాని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ సేవలపై డీఎంహెచ్వో సమీక్ష





**కొత్తగూడెం టౌన్, జూన్ 9 (మనం న్యూస్):** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమం 10వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తుకారాం రాథోడ్ మంగళవారం గుడిపాడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (యూపీహెచ్సీ) సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించి, యాంటినేటల్ కేర్ (ఏఎన్సీ) క్లినిక్ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. గర్భిణీల నమోదు, ఆరోగ్య పరీక్షలు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, రిఫరల్ సేవలు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై అధికారులతో చర్చించారు. సంబంధిత రికార్డులు, సిబ్బంది హాజరు వివరాలను తనిఖీ చేసి సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ప్రసూతి పూర్వ వైద్య సేవలు అందించడం ద్వారా మాతా--శిశు మరణాల రేటును తగ్గించడమే పీఎంఎస్ఎంఏ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డా. తుకారాం రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్య, ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రతాప్, డిపిఎంఓ మోహన్తో పాటు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారత పోలీస్ వెయిట్లిఫ్టింగ్ క్లస్టర్



**కొత్తగూడెం టౌన్ జూన్ 9 (మనం న్యూస్ ) :** 2026-27 పోటీలలో పవర్ లిఫ్టింగ్ 59 కేజీల విభాగంలో మొత్తం 400 కేజీల బరువు ఎత్తి కాంస్య పతకం సాధించిన వంశీని నేడు ప్రకాశం స్టేడియంలో అథ్లెటిక్స్ క్రీడాకారులు శాలువాతో సత్కరించి అభినందించారు. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్లోని మధుబన్ పోలీస్ అకాడమీలో నిర్వహించిన 3వ అఖిల భారత పోలీస్ వెయిట్లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలలో వంశీ ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కోచ్ మల్లికార్జున్ రావు, సుష్మ భాయ్ మాట్లాడుతూ వంశీ సాధించిన విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొని వంశీకి శుభాకాంక్షలు తెలిపారు.

## రాపిడోను నియంత్రించాలి

**– కనకం సూరిబాబు ఆధ్వర్యంలో ఎస్పీ రోహిత్ రాజ్ కి వినతి పత్రం అందజేత**



**కొత్తగూడెం టౌన్, జూన్ 9 (మనం న్యూస్)** : కొత్తగూడెం ప్రాంతంలో ఆటో డ్రైవర్ల జీవనోపాధికి గుదిబండగా మారిన రాపిడో వ్యవస్థను నియంత్రించి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం నాడు ఆటో యూనియన్ ఐఎన్టీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్కు వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం ప్రాంతంలో రా పిడో విస్తృతంగా పెరగడంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ఇప్పటికే పెరిగిన ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, కుటుంబ పోషణ భారంతో సతమతమవుతున్నఆటో కార్మికులపై రాపిడో వ్యవస్థ మరింత ప్రతికూల ప్రభావం చూపుతోందని.గతంలో ఇంధన ఖర్చులు పోగా రోజుకు రూ.600 నుంచి రూ.800 వరకు ఆదాయం వచ్చేదని, ప్రస్తుతం అది రూ.400 .500కు పడిపోయిందని. దీంతో ప్రతి రోజు రూ.200 నుంచి రూ.300 వరకు ఆదాయం తగ్గి కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, వాహన నిర్వహణ ఖర్చులు భరించడం కష్టంగా మారిందని. కొంతమేర ఆటో డ్రైవర్లు కూడా రాపిడో లో చేరి సర్వీస్ ఫుల్ రాబడి నిల్ అనే పద్ధతులు నష్టపోతున్నారని అలాగే డ్రైవర్ల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రాపిడో వాహనాలు సంబంధిత నిబంధనలు, అనుమతులు, భద్రతా ప్రమాణాల ప్రకారం నడుస్తున్నాయా లేదా అనే అంశంపై జిల్లా పోలీసులు, సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని . ఆటో కార్మికుల జీవనోపాధిని రక్షించే దిశగా తగిన చర్యలు తీసుకుని రాపిడో వ్యవస్థపై నియంత్రణ విధించాలని ఎస్పీకి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చల్లంగి శ్రీనివాస్, గంగులు ,సుధాకర్, ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## 55వ డివిజన్ వార్డ్ సభ విజయవంతం

**– కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేయాలి**
**– కోతులు, కుక్కలను తక్షణమే పట్టించాలని వార్డు సభలో తీర్మానం**
**– డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**



**కొత్తగూడెం టౌన్ జూన్ 9 (మనం న్యూస్) :** కొత్తగూడెం మున్సిపాలిటీ 55వ డివిజన్ కూలీ లైన్లో 99 రోజుల పాటు జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా వార్డు సభ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డివిజన్ కార్పొరేటర్ సింగరహరన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి, డివిజన్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇస్తున్న.. రేషన్ కార్డులు, సన్న బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి తదితర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని చెప్పారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని దోమలు ప్రబలకుండా విష జ్వరాలు రాకుండా నెల రోజులకు ఒకసారి వార్డుల్లో స్పెషల్ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని బ్లీచింగ్ దోమలమందు చల్లించి వార్డుని పరిశుభ్రంగా ఉంచాలని, తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలని.. వార్డుని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు

వార్డుల్లో బస్తీలలో పిల్లలను వృద్ధులను గాయపరుస్తూ దాడులు చేస్తున్న కోతులను కుక్కలను తక్షణమే పట్టించాలని వార్డు సభలో తీర్మానం చేశారు ఈ సందర్భంగా డివిజన్లో 26 డ్వాక్రా గ్రూపుల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం జరిగింది

కార్యక్రమంలో వార్డు ఆర్పి. మీరాబాయి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రావుల నాగేందర్, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ కరెంటుఅధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, వార్డు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రైవేటు స్కూల్ టీచర్లు విద్యాబోధకులు

**– ఎండల్లో ఇంటింటి ప్రచారం కంటే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడమే విద్యాసంస్థల బాధ్యత**



**రామవరం, జూన్ 9 (మనం న్యూస్):** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు ప్రైవేటు విద్యాసంస్థలు కొత్త అడ్మిషన్ల కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం సాధారణమే. అయితే కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు టీచర్లను ఇంటింటికి పంపిస్తూ అడ్మిషన్ల కోసం ప్రచారం చేయిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులను ఎండల్లో గంటల తరబడి తిప్పడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులను మార్కెటింగ్ సిబ్బందిలా ఉపయోగించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.విద్యా నాణ్యతను పెంచాల్సిన ఈ సమయంలో ఉపాధ్యాయులకు కొత్త బోధనా విధానాలు, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, విద్యార్థుల మానసిక వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. సమ్మర్ సెలవులను ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధికి వినియోగిస్తే వారు మరింత సమర్థవంతంగా తయారై కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించగలరని పేర్కొంటున్నారు. దీంతో పాఠశాలల ఫలితాలు మెరుగుపడటమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు కూడా మేలు జరుగుతుందని. అడ్మిషన్లు పెరగాలంటే ప్రచారాల కంటే విద్యా ప్రమాణాలు, బోధన నాణ్యత, పాఠశాల ఫలితాలే ప్రధాన ప్రమాణాలుగా ఉండాలని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఎండల్లో ఉపాధ్యాయులను ఇంటింటికి తిప్పుతూ ఒత్తిడి చేయడం కంటే, వారిని మరింత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే దిశగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భూ వివాదం ...రైతుపై గాజు సీసాతో దాడి!



**సుజాతనగర్,జూన్ 9 (మనం న్యూస్) :** వ్యవసాయ భూమి వివాదం తీవ్రరూపం దాల్చి ఓ వ్యక్తిపై దాడికి దారితీసిన ఘటన సుజాతనగర్ రెవెన్యూ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి సమీపంలో చోటుచేసుకుంది. చుంచుపల్లి తండా కు చెందిన మూడ్ భీముడు మరియు చిట్టి రామవారానికి చెందిన మరో కుటుంబం మధ్య వ్యవసాయ భూమి యాజమాన్యంపై కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో సోమవారం భీముడు తన భూమిలో వ్యవసాయ పనులు నిర్వహిస్తుండగా, ప్రత్యర్థి కుటుంబానికి చెందిన తండ్రి, కుమారులు అక్కడికి చేరుకుని ఆ భూమి తమదేనంటూ వాదనకు దిగారు.మాటామాటా పెరిగి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, ఆగ్రహానికి లోనైన వారు గాజు సీసాతో భీముడిపై దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో భీముడు తీవ్రంగా గాయపడగా, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే అక్కడికి చేరుకుని అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.భూ వివాదం కారణంగా జరిగిన ఈ దాడి స్థానికంగా కలకలం రేపింది. ఘటనపై సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# మేదర అన్నపూర్ణమ్మకు ఘన నివాళులు

**– ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం సంతాపం**



**సుజాతనగర్, జూన్ 9 (మనం న్యూస్) :** అభ్యుదయవాది, అంబేద్కర్‌వాది, ప్రముఖ గాయకుడు, ప్రభుత్వ లెక్చరర్ అయిన మేదర వెంకట ముత్యం మాతృమూర్తి స్వర్గీయ మేదర అన్నపూర్ణమ్మ భౌతికకాయానికి భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సుజాతనగర్ మండలంలోని పాత నిమ్మలగూడెంలో హృద్రోగంతో అకాల మరణం చెందిన అన్నపూర్ణమ్మ భౌతికకాయాన్ని దర్శించిన మద్దెల శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ అన్నపూర్ణమ్మ ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాలు, ఆతిథ్యానికి ప్రతీకగా నిలిచిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. మేదర వెంకట ముత్యం వంటి అభ్యుదయవాది, కళాకారుడు, విద్యావంతుడిని సమాజానికి అందించిన మహనీయురాలిగా ఆమెను అభివర్ణించారు. మహిళా లోకానికే వన్నెతెచ్చిన వ్యక్తిత్వం ఆమెదని పేర్కొన్నారు.నివాళి కార్యక్రమంలో ప్రజాగాయకుడు మేదర వెంకట ముత్యం, టీఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, అంబేద్కర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంద్రు రఘునాథ్ బాబు, రాజేశ్వరరావు, అంతోటి రాజు, సాయికుమార్, లెక్చరర్ బండి రామచంద్రరావు, సినీనటులు బాసిమల్ల కనకరాజు, మేదర మారయ్య, బండి సంజీవరావు, మేదర విజయ్, బండి పెద్ద వెంకటేశ్వర్లు, తోకల చంద్రరావు, మేదర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.అన్నపూర్ణమ్మ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ఆకాంక్షించారు.

మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

# కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా తరగతులు

**హాజరైన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**



**చుంచుపల్లి జూన్ 9:(మనం న్యూస్) :** ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు ప్రారంభమైన శిక్షణ కార్యక్రమానికి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల నిర్వహణలో ఏజెంట్ల పాత్ర, ఓటర్లతో సమన్వయం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై నాయకులు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, డీసీసీ కమిటీ సభ్యులు ఎం. ప్రసాద్ బాబు, కొత్వాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, గ్రామ సర్పంచులు, మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# విద్యానగర్ కాలనీలో చోరీ.. కాలనీవాసుల్లో భయాందోళన

**చుంచుపల్లి, జూన్ 9 (మనం న్యూస్):** చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో చోరీ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటిలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి సుమారు రూ.50 వేల విలువైన విద్యుత్ వైర్లు, ఇతర కరెంటు సామగ్రితో పాటు ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఇనుప గేటు, ఇంటి చుట్టూ ఉన్న ఇనుప జాలీలను అపహరించినట్లు సమాచారం. ఉదయం ఇంటి యజమానులు సంఘటనను గుర్తించి స్థానికులకు తెలియజేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల కాలంలో కాలనీలో రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో విద్యానగర్ కాలనీవాసులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. రాత్రి సమయంలో ఇళ్లలో నిద్రపోవాలంటేనే క్షణక్షణం భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. కాలనీలో చోరీలు, దొంగతనాలు పునరావృతం కాకుండా పోలీసులు తక్షణమే స్పందించి రాత్రి గస్తీని పెంచాలని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## – మేయర్ మూడ్ గణేష్





**సుజాతనగర్, జూన్ 9 (మనం న్యూస్)** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20, 21వ డివిజన్లలో ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వార్డు సభల్లో మేయర్ మూడ్ గణేష్ పాల్గొన్నారు. 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి అధ్యక్షతన జరిగిన సభలో మేయర్‌తో పాటు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు సభలు ఎంతో ఉపయోగకరమని, ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిల్వ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లోని సైడ్ డ్రైన్లు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, నిధుల కేటాయింపులో 21వ డివిజన్‌కు ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు.

సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో సమగ్ర అభివృద్ధి చేపట్టాలని కోరారు.

కార్యక్రమం అనంతరం కార్పొరేటర్ శ్రావణి డివిజన్ సమస్యలపై మేయర్‌కు వినతిపత్రం అందజేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కిరణ్, ప్రియాంక, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆర్పీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# టి.యు.డబ్ల్యూ.జే అశ్వరావుపేట డివిజన్ సహాయ కార్యదర్శిగా గట్ల శ్రీనివాసరావు ఎన్నిక

**దమ్మపేట, జూన్ 09:(మనం న్యూస్ )** : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి.యు.డబ్ల్యూ.జే––ఐజేయూ) అశ్వరావుపేట డివిజన్ సహాయ కార్యదర్శిగా దమ్మపేట గ్రామానికి చెందిన వార్త (రూరల్) విలేకరి గట్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మంగళవారం అశ్వరావుపేటలోని టి.యు.డబ్ల్యూ.జే కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ మహాసభలో ఈ ఎన్నికలు జరిగాయి. డివిజన్ అధ్యక్షుడు పీవీ నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు టి.యు.డబ్ల్యూ.జే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి తదితర జిల్లా నాయకులు హాజరయ్యారు. వారి సమక్షంలో అశ్వరావుపేట డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గట్ల శ్రీనివాసరావును డివిజన్ సహాయ కార్యదర్శిగా, అలాగే దృపతి రంజిత్‌ను కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేశారు. గట్ల శ్రీనివాసరావు ఎన్నిక పట్ల దమ్మపేట మండలంలోని పాత్రికేయులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టులు ఎస్కే గోరే, చిక్కాల శ్రీనివాసరావు, మూర్తి, తోట మల్లేశ్వరరావు, అక్కం సత్యనారాయణ, బెల్లంకొండ రామారావు, గిద్ద సాయి, వినోద్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం గట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి పరిరక్షణ కోసం కృషి చేస్తానని, డివిజన్ పరిధిలోని విలేకరుల సమస్యలను సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# బాలికపై లైంగిక దాడికి ఖండన

## నిందితుడికి కఠిన శిక్ష విధించాలి – బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి

## సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అత్యంత అమానుషమైన లైంగిక దాడి ఘటనను సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాధిత బాలికను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, ఆధారాలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో నాలుగు అంతస్తుల భవనంపై నుంచి కిందకు తోసివేయడం సభ్య సమాజం తలదించుకునే అత్యంత ఘోరమైన నేరమని అన్నారు. మహిళలు, బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న లైంగిక దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, చట్టాల పట్ల నేరస్తులకు భయం లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో మాటలకే పరిమితం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత బాలికకు మెరుగైన వైద్య చికిత్సను పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, నగర నాయకులు పత్తిపాక నాగ సులోచన, భాగం అజిత, కూచిపూడి నరేష్, బీబీ ,కుమారి, సుజిత, పావని, అమీనా తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతంలో 12 సంవత్సరాల బాలికపై అత్యంత అమానుష లైంగిక దాడికి పాల్పడి నాలుగు అంతస్తుల భవనం పైనుంచి కిందకు తోసి హత్యాయత్నానికి పాల్పడిన దుండగునిపై కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, ఆధారాలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో నాలుగు అంతస్తుల భవనం పైనుంచి కిందకు తోసివేయడం సభ్య సమాజం తలదించుకునే అత్యంత ఘోరమైన నేరమని అన్నారు. మహిళలు, బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న లైంగిక దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, చట్టాల పట్ల నేరస్తులకు భయం లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో మాటలకే పరిమితం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత బాలికకు మెరుగైన వైద్య చికిత్సను పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ గడువు పొడిగించాలి

## – మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** దళిత ముస్లింలు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పన అంశంపై అధ్యయనం చేస్తున్న జస్టిస్ కె.ఎన్. బాలకృష్ణన్ కమిషన్ పదవీకాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో కమిషన్ గడువును మరో ఏడాది పాటు పొడిగించాలని మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా కేంద్ర ప్రభుత్వాన్ని మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం 2022లో జస్టిస్ కె.ఎన్. బాలకృష్ణన్ నేతృత్వంలో రెండేళ్ల కాలపరిమితితో కమిషన్ను ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటి వరకు సమగ్ర స్థాయిలో అధ్యయనం పూర్తి కాలేదని అన్నారు. దేశవ్యాప్తంగా పర్యటించి దళిత ముస్లింలు, దళిత క్రైస్తవుల సామాజిక, ఆర్థిక పరిస్థితుల కమిషన్ విచారణ జరపాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం ఏడు రాష్ట్రాల్లో మాత్రమే పర్యటించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కమిషన్ పర్యటించకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం ఢిల్లీలోని కార్యాలయం ద్వారా మాత్రమే వివిధ సంఘాల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కమిషన్ నివేదిక సమగ్రత దెబ్బతినే ప్రమాదం ఉందని యాకూబ్ పాషా ఆందోళన వ్యక్తం చేశారు. దళిత ముస్లింలు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తే విద్య, ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అందువల్ల కమిషన్ గడువును పొడిగించి దేశవ్యాప్తంగా విస్తృత పర్యటనలు నిర్వహించి లోతైన అధ్యయనం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలి

## ఎంపీ వద్దిరాజు డిమాండ్



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మం రాపర్తినగర్ లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం డిమాండ్ చేశారు. దాడిని తీవ్రంగా ఖండించారు. బాలికను లైంగిక వేధింపులకు గురి చేసి భవనంపై నుంచి తోసేసి చంపడానికి కుట్రపన్నిన రాక్షసుడిపై చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను వారు కోరారు. బాధితురానికి మెరుగైన వైద్య సాయమందించి ప్రాణాలు కాపాడాలని, కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు .ఇటువంటి అమానుష, అమానవీయ ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**– దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**





**దమ్మపేట,జూన్ 09 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహని ర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు దిశా కమిటీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ,జిల్లా కలెక్టర్ అంకిత్,దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో విస్తృత పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ముందుగా ఆదివాసీ కొండరెడ్డి



గిరిజన గ్రామాలైన పూసుగూడెం, కట్కూరులో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో మాట్లాడారు అనంతరం పట్వారిగూడెం నుండి పాకలగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి స్థానిక రైతు వేదికలో రాచూరుపల్లి,మల్లారం గ్రామాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు అలాగే పట్వారిగూడెంలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు.నాయుడుపేట మొద్దులగూడెం గ్రామంలో రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేం దుకు రెడ్యాలపాడు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలో పర్యటించి కొమరంభీం అర్బన్ ఎకో పార్క్ నిర్మాణానికి శంకుస్థా పన చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే కొత్త మామిళ్ల వారిగూడెం గ్రామానికి చెందిన డబుల్ బెడ్‌రూ మ్ ఇళ్ల లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి ,అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్, జిల్లా మండల స్థాయి ఉన్నతాధికా రులు జిల్లా మండల స్థాయి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- మిగిలి పోయిన సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు తక్షణమే ఇవ్వాలి
- వృద్ధాప్య, వితంతువు, వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్

**దమ్మపేట, జూన్ 09 (మనం న్యూస్)** ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక లో వ్యవసాయ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రము లో సంఘం కార్యాలయంలో సంఘం సీనియర్ నాయకులు బ్రహ్మయ్య అధ్యక్షతనలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహా సభ లో అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్, పెట్రోల్,డీజిల్ ధరలను వేంటనే ఉపస్వరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలకు అన్యాయం చేస్తూ బడా కార్పొరేట్ లకు అనుకూల విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ఆ స్థానంలో విబీజీ రామ్ జీ చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కార్మికుల పొట్టా కొడుతుందని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు ఎటువంటి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ 600 రూపాయలు 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కు ఉపాధి కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారించడంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులపై ఫారెస్టు




అధికారులు దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు మండలంలోని వివిధ రకాల పనులు చేస్తున్నా వ్యవసాయ కూలీలకు రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల మండల అధ్యక్షులు గా పిల్లి నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి గా కొల్లిపోగు శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 12 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, రమేష్,వేంకటరమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధుల అభినందన కార్యక్రమానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**దమ్మపేట,జూన్ 09 (మనం న్యూస్) :** ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ చంపా పేటలో జరిగే రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు అభినందన సత్కారం ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు.దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు,దారా రమేష్,తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.

## స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అప్పగించవద్దు!!

**– సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్**



**దమ్మపేట, జూన్ 09 (మనం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టి కాహారం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఈ పథకం లక్ష్యాలకు తగ్గట్లుగా పటిష్టంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం కనబడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు.మంగళవారం మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం మండల మహాసభ జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికులుగా పనిచేస్తున్నప్పటికీ వీరికి కనీస వేతనం,ఇతర సౌకర్యాలు కల్పించలేదని ఎన్నికల్లో కార్మికుల ఓట్ల కోసం వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చి ఒక్క పైసా కూడా పెంచలేదని అన్నారు. పేద పిల్లలకు వండి పెడుతున్న వంట కార్మికులను మార్చి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగిం చడానికి వంట కార్మికుల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.ఒకవైపు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రోజురోజుకి ఆకాశాన్ని అంటు తుంటే వంట కార్మికులు రోజుకు 100 రూపాయలతో ఎలా కుటుంబాలని గడుపుతారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు పదివేల రూపాయల వేతనం పెంచాలని, డిమాండ్ చేశారు.అనంతరం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులుగా సత్యవతి సంఘ శ్రీదేవి కోశాధికారిగా కుంట జ్యోతిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు జయలక్ష్మి విజయలక్ష్మి యశోద పార్వతి సంధ్య ఈశ్వరమ్మ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## కష్టాలలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం మనందరి బాధ్యత

### అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య



**దుమ్ముగూడెం, జూన్ 9 (మనం న్యూస్ ):** కష్టాలలో, ఆపదలో ఉన్నవారిని మానవత్వంతో ఆదుకోవడం మన అందరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం. వీరయ్య అన్నారు. దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధి ముసలిమడుగు గ్రామానికి చెందిన శ్రీమతి సోయం సీతమ్మ ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురై తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు ఆ కుటుంబం సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలారు. ఈ విషయం తెలుసుకున్న వీరయ్య మంగళవారం ఆ కుటుంబ కలిసి పరామర్శించారు. అగ్నిప్రమాదం వల్ల కలిగిన నష్టంపై ఆరా తీసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ పొదెం వీరయ్య గారు మాట్లాడుతూ బాధిత కుటుంబం త్వరగా సాధారణ పరిస్థితులకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు,తెల్లం హరికృష్ణ, జిల్లా మీడియా, కమ్యూనికేషన్స్ కన్వీనర్ కనుబుద్ది దేవా జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి సాంబశివరావు,పర్ణశాల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వాగే శ్రీధర్, మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు, వరుణ్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కారం నవీన్, వార్డ్ సభ్యులు సవలం భద్రయ్య, వెంకటరమణ, అల్లేష్,కొమరం గజేంద్ర, కొమరం భరత్, వాగే భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత పాటిస్తాం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు

**చర్ల, జూన్ 9 (మనం న్యూస్) :**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో దళారుల మాటలను నమ్మిమోసపోవద్దని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కే విజయకుమార్ నాయుడు లబ్దిదారులకు విజ్ఞప్తి చేసారు. ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని ఆయన స్పష్టం చేసారు. ఇండ్ల మంజూరు పేరుతో ప్రజలను మోసం చేసే దళారులను నమ్మి ఎవరూ డబ్బులు చెల్లించవద్దని సూచించారు. లబ్దిదారుల ఎంపిక విషయంలో పూర్తిగా ప్రభుత్వ పారదర్శకంగా, నిబంధనలు, అర్హత ప్రమానికంగానే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులను నమ్మవద్దని, అటువంటి వారి సమాచారం తెలిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని విజయ్ నాయుడు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

### – భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి



**భద్రాచలం, జూన్ 9 )మనం న్యూస్ ):**ఇన్స్టాగ్రామ్‌లో మా అనుమతి లేకుండా మా ఫోటోలు పెట్టి, మా పాలకమండలి 6 నెలల పరిపాలనపై దుష్ప్రచారం చేస్తూ, అభ్యంతరకరమైన కామెంట్లు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకమండలి భద్రాచలం ఎన్నికైన వార్డు సభ్యులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నాము. మేము ప్రజా ప్రతినిదులుగా సమాజంలో మాకు , మా కుటుంబాలకు మంచి గౌరవ మర్యాదలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా బిసీఎం ముచ్చట్లు అనే ఇన్స్టాగ్రామ్ ఖాతాలో మా అనుమతి లేకుండా మా ఫోటోలను పోస్ట్ చేశారు. ఈ 6 నెలల పరిపాలనపై ఓటింగ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా, మమహిల వార్డ్ మెంబెర్ వ్యక్తిగత విషయాలు కూడా పోస్ట్ చేసే డిలీట్ చేయటం జరిగింది. మా రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగించేలా అందులో పోస్టులు పెట్టారు. అంతేకాకుండా, ఆ పోస్ట్ కింద కొంతమంది వ్యక్తులు మమ్మల్ని వ్యక్తిగతంగా దూషిస్తూ, అత్యంత అభ్యంతరకరమైన కామెంట్లు పెడుతున్నారు. దీనివల్ల మాకు ,మా కుటుంబ సభ్యులు తీవ్ర మనస్తాపానికి గురయ్యాము. కావున, సదరు ఇన్స్టాగ్రామ్ పేజీ నిర్వాహకులపై మరియు అందులో దుర్భాషలాడుతూ కామెంట్లు పెట్టిన వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత, ఐటి చట్టం నిబంధనల ప్రకారం విచారణ జరిపి, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ పోస్టులను తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## రోడ్డు విస్తరణ –సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలన

### – సమితి సింగారం ప్రజల కల సాకారం – ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు

### – మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, సర్పంచ్ మాధవరావు



**మణుగూరు, జూన్ 9(మనం న్యూస్):** మణుగూరు మండల పరిధిలో ఎమ్మెల్యే పాయం ప్రత్యేక చొరవతో మణుగూరు బస్ డిపో సమీపం నుండి కూనవరం వరకు చేపట్టిన రహదారి విస్తరణ (రోడ్డు వైడెనింగ్) ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.మండల , ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధిని కార్యరూపంలో చూపిస్తు అభివృద్ధి పనులు కేవలం రహదారి నిర్మాణానికే పరిమితం కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించ బడుతున్నాయని ఈ పరిసర గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, రవాణా రంగాలకు కూడా కొత్త ఊపు రానుంది. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకుడు తమకు లభించడం అదృష్టమని కొనియాడారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కొనసాగుతున్న అభివృద్ధి పనులను మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సమితి సింగారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరే విధంగా అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తిఅయ్యే దశకు చేరుకుంటున్నాయి అని అభివృద్ధి -- సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత అభివృద్ధిగ్రామీణ ప్రాంతాలకు పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్, రహీం పాషా, కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, జీవి, యాకుబ్ అలీ, కొమరం రామ్మూర్తి, సాంబశివరావు, కుమార్, చలపతి రావు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చడం చట్టవిరుద్ధం

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య ,జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు

### తిరుమలాపురం గ్రామంలో వరి కొయ్యలను కాల్చిన రైతుకు 5 వేల రూపాయలు జరిమానా



**ఖమ్మం, జూన్ 09(మనం న్యూస్)ః** పంట అవశేషాలను కాల్చడం చట్ట విరుద్ధమని, రైతులు అలాంటి చర్యలకు పాల్పడవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామ పంచాయతీ పరిధిలో వరి కొయ్యలను (పంట అవశేషాలను) కాల్చినందుకు బి. క్రిష్ణా రావు అనే రైతుకు గ్రామ పంచాయతీ ద్వారా 5 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.పంట కోత అనంతరం వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి తదితర పంటల అవశేషాలను బహిరంగంగా కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమిలోని సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని తెలిపారు. దీని ప్రభావం తదుపరి పంటల దిగుబడులపై ప్రతికూలంగా పడుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నప్పటికీ కొంతమంది రైతులు ఇంకా ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా కంపోస్టు, వర్మీ కంపోస్టు తయారీకి వినియోగించుకోవాలని, అలాగే ఇంధనంగా ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.27, పర్యావరణ, అటవీ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఉత్తర్వుల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు, పంట అవశేషాలను కాల్చడాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు సాధారణ స్థాయిలో పంట అవశేషాలను కాల్చిన ప్రతి ఘటనకు 5 వేల పర్యావరణ పరిహారం (జరిమానా) విధిస్తారని, భారీ స్థాయిలో వ్యర్థాలు లేదా పంట అవశేషాలను కాల్చినట్లయితే 25 వేల వరకు జరిమానా విధించే నిబంధన అమలులో ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీలే ఇటువంటి ఘటనలపై పర్యావరణ పరిహారం విధించే అధికార సంస్థలుగా ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అనుసరించాలని, లేని పక్షంలో చట్టప్రకారం జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, భూసార సంరక్షణ, వ్యవసాయ ఉత్పాదకత పెంపు కోసం ప్రతి రైతు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు ఆ సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మహనీయులను మరువొద్దు..

- వీరి పోరాట ఫలితంగానే స్వేచ్ఛగా జీవిస్తున్నాము
- గిరినేతరులు మనతో కలసి జీవించడం ఆనందకరం
- చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలి
- ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- ఏజెన్సీ చట్టాల అమలు బాధ్యత అధికారులదే
- కొమరం భీం విగ్రహావిష్కరణ సభలో ఎంఎల్ఏ తెల్లం









**చర్ల, జూన్ 9 (మనం న్యూస్) :** ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేసిన బిర్సా ముండా, కొమరం భీం, మల్లు దొర, గంటం దొరల వంటి మహనీయులను ఆదివాసీ సమాజం ఎన్నటికీ మరువవద్దని, వారు చూపిన భాటలోనే పయనించి జాతి సంక్షేమం, ఎదుగుదల కొరకు కృషి చేయాలని భద్రాచలం ఎం ఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. మండలంలోని కేశవాపురం గ్రామ పంచాయతీ ప్రజల సహకారంతో కేశవాపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీం విగ్రహాన్ని ఎంఎల్ఏ వెంకట్రావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపుల శారద అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ఆదివాసీలను ఉద్దేసించి ప్రసంగించారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఆదివాసీల స్వయం పాలన కొరకు పోరాడిన యోధుడు బిర్సా ముండా వర్ధంతి రోజే కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషకరమని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి తెలంగాణ నిజాం నవాబుల పాలనలో ఉండి దోపిడీకి గురవుతున్న గిరిజనుల పక్షాన నిలిచి జల్, జంగిల్ జమీన్ పేరుతో అడవులను రక్షించి అటవీ సంపద తమకే దక్కుతుందని పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని గుర్తు చేశారు. ఆదివాసీలకు అండగా నిలిచిన ఇటువంటి మహనీయుల పోరాటాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఆదివాసీల పక్షాన పోరాటం చేసిన మహనీయులను మరవవద్దని, వారు చేసిన పోరాట ఫలితంగానే నేడు ఆదివాసి సమాజం స్వేచ్ఛగా జీవిస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అడవులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకే అక్కడి సంపద దక్కుతుందని పోరాటం చేసిన ఫలితంగానే ఆదివాసి సమాజం ఎన్నో ఏళ్లుగా అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గిరిజనేతరులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవించడం సంతోషకరమని పేర్కొన్నారు. గిరిజనుల జీవన విధానానికి ఎక్కడ ఆటంకం కలగకుండా వీరు సహకరించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఆదివాసికి చేరేలా తాను కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి గుడిసె లేని గూడేలుగా మర్చే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఆదివాసీ గూడేల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పనులకు నిదులు కేటాయించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమం - అభివృద్ధిని జోడెడ్ల బండిలా సమపాల్లలో ముందుకు తీసుకు వెళ్తానని స్పష్టం చేశారు. చిన్నారులు, యువతీ, యువకులు విద్యపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. చదువు కుంటేనే భవిష్యత్ ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లల చదువులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి సారించి బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు ఉద్యోగం లేకుంటే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా నలుగురికి ఉపాధి కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆదివాసీలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తోందని, రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణం పెంచుకోవాలని కోరారు. యువతీ యువకుల కొరకు ప్రతి గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, వీటి ద్వారా యువతను స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని, ఇక్కడి ప్రజలకు ఆధునిక హంగులతో కార్పొరేట్ స్దాయి వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రూ.10 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగంగా సాగుతోందని ప్రకటించారు. ఏజెన్సీ చట్టాలను అమలు చేసే బాధ్యతను అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదివాసీ విద్యార్దులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో జిఎస్పి రాష్ట్ర అద్యక్షుడు పాయం సత్యనారాయణ, ఏటిఏ రాష్ట్ర అద్యక్షుడు కల్లూరి జయబాబు, డాక్టర్ అరుణ్ కుమార్, ఏఎస్పి రాష్ట్ర అద్యక్షుడు సోయం కామరాజు, తుర్రం రామారావు, తుర్రం నాగేశ్వరరావు, సోడి వెంకటేశ్వరరావు, పాయల బుచ్చిబాబు, తాటి రామకృష్ణ, శ్యామల రామారావు, చిడెం హిమగిరిబాబు, కాపుల నాగరాజు, కోరెం సూర్యనారాయణ, తాటి పాపారావు, టిపిసిసి ప్రదాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, డిసిసి ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంకరాజు, ఇందల రమేష్, గుమ్మడి నవభావతి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రాబందు కిన్నెరసానికి తరలింపు



**చర్ల, జూన్ 9 (మనం న్యూస్) :** మండలంలోని తిప్పాపురం గ్రామస్తులకు సోమవారం రాత్రి జిపిఎస్ ట్రాక్ తో చిక్కిన రాబందును అటవీశాఖ అధికారులు స్వాదీనం చేసుకున్నారు. రేంజ్ అదికారి రంజిత ఆదేశాల మేరకు సెక్షన్ అదికారి రాజేష్ నేతృత్వంలోని సిబ్బంది గ్రామానికి చేరుకొని రాబందును స్వాదీనం చేసుకుని సురక్షితంగా అటవీశాఖ కార్యాలయంకు తరలించారు. ప్రదమ చికిత్స అనంతరం ఆహారం పెట్టారు. రాబందు కర్నాటక రాష్ట్రంలోని తడోబా పులుల అభయారణ్యం నుండి వచ్చినట్లు తెలిపారు. పక్షి సుదీర్ఘ ప్రయాణం చేయడంతో అలసిపోయిందని, ప్రదమ చికిత్స అనంతరం కోలుకుంటోందని తెలిపారు. ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు రాంబందును ప్రత్యేక వాహనం ద్వారా పాల్వంచలోని కిన్నెరసాని సంరక్షణా కేంద్రానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు.



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## ఆందోళన వద్దు..అండగా నేనుంటాను...

- కార్యకర్తలతో రహస్య మంతనాలు జరిపిన పొదెం
- ఆత్మీయ సమావేశం పేరిట రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ
- పోడు సాగుదారులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ



**చర్ల, జూన్ 9 (మనం న్యూస్) :** ప్రభుత్వ, పార్టీ పదవుల కేటాయింపు విషయంలో నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భద్రాచలం మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్ద కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య భరోసా ఇచ్చారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడి నియామకంతో మండల కాంగ్రెస్ పార్టీలో రగిలిన అసంతృప్త జ్వాలల నేపథ్యంలో మంగళవారం చర్ల పర్యటనకు వచ్చి ఒక నాయకుని నివాసంలో పొదెం రహస్య మంతనాలను జరపడం ప్రాదాన్యతను సంతరించుకుంది. ఆత్మీయ సమావేశం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో వివిద గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల సమస్యలు, రాజకీయ స్దితిగతులను అడిగి తెలుసుకున్నారు. మొదటి నుండి పార్టీని నమ్ముకున్న వారికి ఎటువంటి అన్యాయం జరగదని, తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాదమిక సహకార సంఘం చైర్మన్ నియామకంకు ఇంకా సమయం ఉందని, ఈ విషయమై అసెంబ్లీలో బిల్ పాస్ అవ్వాల్సి ఉన్నందున తొందర పడవద్దని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ను నమ్ముకున్న ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాద్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రామ స్దాయి నుండి పార్టీని బలోపేతం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా కొందరు పోడు సాగుదారులు అటవీశాఖ అదికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి తీసుకు రావడంతో ఆ శాఖ అదికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఆదివాసీ పట్ల కఠిన వైఖరి వద్దని అదికారులను కోరారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ నాయకుడు చల్లకోటి లక్ష్మి నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బందారు రామకృష్ణ, జవ్వాది రవికుమార్, మేడిచర్ల వీరకుమార్, మడకం పద్మజ, ఆవుల విజయభాస్కరరెడ్డి, సుందరి సురేష్, పటేల్ వెంకటేశ్వరరావు, బోరా పెద్దిరెడ్డి, దోమల రవికాంత్, ఆవుల శ్రీనివాసరావు, అలవాల బాలు, తోటమల్ల వరప్రసాద్, బోరింగ్ సత్తిబాబు, సుందరి పెద్దిరాజు, మచ్చా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయ హుండీ చోరీ

- హుండీని ఎత్తుకెల్లిన దొంగలు
- హుండీలో లక్ష నగదు ?





**చర్ల, జూన్ 9 (మనం న్యూస్) :** చర్ల మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయం హుండీ చోరీకి గురయింది. చర్లలో గత కొంత కాలంగా సాగుతున్న దొంగతనాల పరంపర కొనసాగుతోంది. గడచిన పది రోజులుగా ఇండ్లు, దుకాణాలకు పరిమితమైన దొందల దృష్టి ప్రస్తుతం దేవాలయాలపై మరలింది. ఆదివారం అర్దరాత్రి పాతచర్ల శివాలయం హుండీ పగుల గొట్టేందుకు ప్రయత్నించి విఫలమైన దొంగలు సోమవారం అర్దరాత్రి మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా గల శ్రీ కనకదుర్గమ్మ ఆలయం భారీ స్టీల్ హుండీని ఎత్తుకు వెల్లారు. అర్దరాత్రి వేళ ఇద్దరు దొంగలు ఆలయం స్టీల్ గ్రిల్స్ కు వేసిన తాళాలను పగులగొట్టి లోనికి ప్రవేశించారు. అక్కడ ఉన్న స్టీల్ హుండీని భుజాలపై మోసుకొని తాపీగా ఉడాయించారు. హుండీలోని ఆదాయం గత ఐదు నెలలుగా లెక్కించలేదని తెలుస్తోంది. అందులో భక్తులు కానుకగా వేసిన సుమారు లక్ష నగదు ఉంటుందని భావిస్తున్నారు. కాగా దొంగలు ఆలయంలోకి ప్రవేశించి హుండీని ఎత్తుకెల్లినది సిసి కెమేరాలో రికార్డు అయింది. ఇద్దరు దొంగలు చర్లకు చెందిన యువకులుగా గుర్తించారు. వీరే గత పదిరోజులుగా వరుస దొంగతానాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## పొంగులేటిని కలిసిన కోరం..

### నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ



**టేకులపల్లి జూన్ 9 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారంరోజు వారిస్వగ్రామమైన నారాయణపురం లో ఇల్లందు నియోజక వర్గశాసనసభ్యులు కోరం కనకయ్య. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈది గణేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజక వర్గంలో రెండో దప్ప ఇందిరమ్మ ఇండ్ల మంజూరు గురించి. సీసీ రోడ్లు బ్రిడ్జిలు కల్వర్టులు గ్రామాల నుండి రైతులు సాగు భూముల్లోకి వెళ్లే మెట ల్ రోడ్డు మరమ్మతులు బీటి రోడ్లు సైడ్ కాలవలు డ్రైనేజీలు చెరువులు కుంటలు కాలవలు తూములు మరమ్మతులు పలు అభివృద్ధి విషయాలు రెవిన్యూ రవాణా పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి :జడ్జి స్వరూప కాటం



**ఇల్లందు, జూన్ 9 (మనం న్యూస్) :** ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు లో మంగళవారం ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు జడ్జి స్వరూప కాటం, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్. హెచ్. ఓ. లు బాధ్యతగా సహకరించి రాజి పడదగిన కేసులను ఇరువర్గాల సమన్వయ పరిచి, ఆయా స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమం లో, కోర్టు సూపర్డెంట్ రామకృష్ణ, ఇల్లందు కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లు కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యాపారం కాకూడదు

**ప్రైవేటు విద్యాసంస్థలలో నిబంధనలకు మించి వసూలు చేస్తున్న ఫీజును అరికట్టాలి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ డిమాండ్**



**ఇల్లందు, జూన్ 09 (మనం న్యూస్) :** ఇల్లందు టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు చాందావత్ రమేష్ బాబు, దాసరి గోపాలకృష్ణ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో విద్య అనేది ప్రతి ఒకరి హక్కు అని ... వ్యాపారం కాదు అని ,ప్రతి సంవత్సరం జూన్ నెల రాగానే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలవుతోంది. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ, పుస్తకాలు, యూనిఫారాలు, ఇతర విద్యా సామగ్రి పేరుతో అధిక భారం మోపుతున్నాయి. అలాగే పుస్తకాల దుకాణాలు బిల్లు ఇవ్వకుండా, తమకు నచ్చిన ధరలను వసూలు చేస్తున్న ఘటనలుకూడాపెరుగుతున్నాయి. ఒకే పుస్తకానికి ఒక్కో చోట ఒక్కో ధర ఉండడం వల్ల తల్లిదండ్రులు తీవ్రఇబ్బందులుఎదు ర్కొంటున్నారు.విద్య అనేది వ్యాపారం కాకూడదు అని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీస అవసరాలు కూడా కల్పించకుండా పాఠశాలలో నిర్వహణ నిర్వహిస్తున్నారని ఎంత తెలిసినా అధికారం యంత్రాంగం ఎలాంటి చర్యలు లేకుండా ప్రతి సంవత్సరం మామా అన్నట్టు ముందుకు వెళ్తున్నారని, ఏజెన్సీ ఏరియాలలో ఇంతలా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు దృష్టి సారించకపోవడం విచారకమైన విచారకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించడంతో పాటు, పుస్తకాల విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలి. బిల్లు లేకుండా విక్రయాలు చేసే పుస్తక దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.జూన్ నెల అంటేనే భయపడే పరిస్థితి కాకుండా, ప్రతి పిల్లవాడికి అందుబాటులో విద్య లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.ఈ కార్యక్రమం లో కామ ప్రణయ్, ముక్కు శ్రీవెద్ మౌనిష్, సోను తదితరులు పాల్గొన్నారు

## ఎంఎల్ఏ కోరం కనకయ్యను కలిసిన గద్దల రమేష్



**ఇల్లందు, జూన్ 09 (మనం న్యూస్) :** ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్యను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా గద్దల రమేష్ ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన గద్దల రమేష్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కథల రమేష్ ను షాలువ కప్పి ఆశీర్వదించిన కోరం అధిష్టానం నిన్ను నమ్మి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని పార్టీని బలోపేతం చేయడానికి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొల్లా సూర్యం, అదేవిధంగా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగంటి చిన్న శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, మాదిగ పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన డోజర్

### -కుమారుడు మృతి.. తండ్రికి గాయాలు



**బూర్గంపహాడ్, జూన్ 9(మనం న్యూస్):** ద్విచక్రవాహనాన్ని డోజర్ ఢీకొనగా కుమారుడు మృతిచెందాడు. తండ్రికి గాయాలయ్యాయి. సారపాక చందు బజార్ సమీపంలో మంగళవారం జరిగింది. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పాత సారపాకకు చెందిన చెలికాని ప్రవీణ్, గణేష్ లు తండ్రీకొడుకులు చందు బజార్లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతున్నారు. మోతే పట్టీనగర్ వైపు నుంచి వస్తున్న డోజర్(బుల్) ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చెలికాని గణేష్(15) అక్కడికక్కడే మృతిచెం తండ్రి ప్రవీణ్ కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. మృతుడి బాబాయ్ చెలికాని లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వీరాపురంలో బిర్సాముండా 126వ వర్ధంతి



**ఇల్లందు, జూన్ 09 (మనం న్యూస్) :** ఇల్లెందు మండలం వీరాపురం గ్రామంలో మంగళవారం బిర్సముండా 126వ వర్ధంతివీరాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కల్తీ వెంకన్నఅధ్యక్షతననిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు. ఏఐయుకేఎస్, జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న .మండల కార్యదర్శి పూనెం కుమార్. డివిజన్ నాయకులు ఆవుల కిరణ్. శ్రీరామ్ కోటయ్య. యదలపల్లి సావిత్రి. బండారి సత్యం. జూకంటి గాంధీ. లు మాట్లాడుతూ ఝార్ఖండ్ ప్రాంతంలోని ఉలిహాటు గ్రామంలో 1875 నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా వేరే గ్రామంలోని జర్మన్ మిషన్ స్కూల్లో చేరిన ఆయన ప దేశాల చరిత్రను చదివి బ్రిటీష్ పాలకుల అణిచివేత దోపిడి గురించి తెలుసుకున్నారు బడి నుంచి బయటికి వచ్చి 1894లో ఆంగ్లేయుల దోపిడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. ముండా ఉలుగులాన్ గా అదెంతో ప్రసిద్ధి చెందింది .తన ప్రజలకు బిర్స మత నాయకుడు కూడా అయ్యారు. ఆ క్రమంలోనే 1899లో ఆయన సాయుధ పోరాట పందాలు ఎంచుకొని అనుచరులతో కలిసి టాణాలను భూస్వాముల ఇళ్లను ఆంగ్లేయుల ఆస్తులను ధ్వంసం చేశారు. బ్రిటీష్ పాలకులకు సింహ స్వప్నం మయ్యారు. ఆ క్రమంలో బిర్సముండాను పోలీసులు అరెస్టు చేయగా 1990 జూన్ 9న రాంచీజైల్లోనే తుది శ్వాస విడిచారాయన బ్రిటీష్ వారి విష ప్రయోగం వల్లే బిర్సా చనిపోయరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాంకుడోతు శంకర్. బుర్ర లక్ష్మయ్య. మోడం రాంబాబు. బానోతు లస్కర్. చాట్ల వెంకన్న. ఇస్లావత్ కోటేష్. కోరం ముత్తక్క. సువర్ణపాక ధర్మయ్య. ఏలుగు శాంతారావు పాల్గొన్నారు.

# మాట నిలపెట్టుకున్న పినపాక శాసనసభ్యులు పాయం

**గుండాల,జూన్9(మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం గుండాల మండల పరిధిలోని కాచనపల్లి గ్రామ పంచాయతీ లో పర్షిక వారి ఇలవేల్పు ఆంబాల లక్ష్మయ్య ఆలయ ప్రాంగణంలో బోర్ వేపిస్తానని గత సంవత్సర జాతర సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఖదీర్ ఆధ్వర్యంలో బోర్ వెల్ సహాయంతో బోర్ వేపించడం జరిగింది అలాగే తక్షణమే దానికి చేతి పంపు సహాయం నీటిని వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పర్షిక వంశస్తులు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో ఏ ఏం సి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్,మాజీ



ఎంపీపీ చాట్ల పద్మ ,పూజారి చిన్న లక్ష్మయ్య,దొర కోరం రవి, వార్డ్ మెంబర్ లు పర్షిక సుమలత, పూనెం లక్ష్మి, కొమరం వెంకటేష్, జోసఫ్, నాయకులు పోలెబోయిన బాబురావు,చాట్ల సూరయ్య, బొంగు చంద్రశేఖర్,పర్షిక వినోద్ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇంధన ధరల పెంపుపై ఎర్రజెండా పోరు

**– పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గింపే లక్ష్యం**
**–కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి**
**–సీపీఐ శాంతినగర్ శాఖ సభ్యుడు కర్నే రామారావు పిలుపు**

**మణుగూరు, జూన్ 9(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ రేపు కొత్తగూడెంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ శాంతినగర్ శాఖ సభ్యుడు కర్నే రామారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై పెద్ద పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరుస్తూ, మరోవైపు సామాన్య ప్రజలపై మోయలేని ఆర్థిక భారాలను మోపుతోందని విమర్శించారు. ఇప్పటికే నిరుద్యోగం, పెరుగుతున్న జీవన వ్యయం, ఆకలి చావులు, ఆత్మహత్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు అవసరమైన వస్తువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పోరాటానికి



ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్దఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు.రేపు ఉదయం 10 గంటలకు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద జరిగే ముట్టడి కార్యక్రమంలో శాంతినగర్ శాఖ నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కర్నే రామారావు కోరారు.

# డ్రైనేజీ పనులను వెంటనే చేపట్టాలి

**అశ్వాపురం, జూన్ 9 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో బిటి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజీ కాలువలు ధ్వంసం కావడంతో, యధావిధిగా డ్రైనేజీ కాలువలలో మట్టి తీసి అప్పచెబుతామన్న ఆర్ అండ్ బి అధికారులు నేటి వరకు పట్టించుకోలేదని అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఆర్ అండ్ బి అధికారులు డ్రైనేజీ కాలువలలోని మట్టిని తీయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే డ్రైనేజీ కాలువలలోని మట్టి తీయించి గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు.



# దేశ రక్షణకు ఎంపికైన గిరిజన యువత అగ్నివీర్‌గా ఇద్దరి ఎంపిక

**అశ్వాపురం, జూన్ 9 (మనం న్యూస్) :** మండలంలోని మిట్టగూడెం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థులు భారతదేశ రక్షణ రంగంలో సేవలందించే అగ్నివీర్ పథకానికి ఎంపిక కావడం విశేషం. ఇటీవల విడుదలైన అగ్నివీర్ నియామక ఫలితాల్లో కళాశాలలో ఎంపీసీఎస్ గ్రూపులో చదువుతున్న బి. జనార్ధన్, ఈపీపీ గ్రూపులో చదువుతున్న సాంబశివరావు ఎంపికయ్యారు. వీరి ఎంపికతో కళాశాలలో ఆనంద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి బండారుపల్లి విద్యార్థులను అభినందిస్తూ, దేశ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. గిరిజన



ప్రాంతాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ రక్షణ రంగంలో అవకాశాలు దక్కించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థుల ఈ



విజయానికి అధ్యాపకులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

# మహిళ తలపై డ్రెస్సింగ్ టేబుల్ పడి తీవ్ర గాయాలు

**108 వాహనంలో ఆసుపత్రికి తరలింపు...**
**108 సిబ్బంది సత్వర సేవలతో తప్పిన ప్రాణాపాయం...**

**ఆళ్లపల్లి, జూన్ 9 (మనం న్యూస్):** డ్రెస్సింగ్ టేబుల్ తలపై పడి మహిళకు గాయాలైన విషాదకర సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పాతూరు పంచాయతీ గ్రామంలో ఈసం నరసమ్మ అనే మహిళ తన ఇంట్లో గృహోపకరణాలు సర్దుతున్న సమయంలో అనుకోకుండా డ్రెస్సింగ్ టేబుల్ అని తలపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడింది. దానితో ఆ మహిళకు తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం ప్రారంభమైంది. కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. సమాచారం



అందుకున్న వెంటనే 108 సిబ్బంది అంబులెన్స్ పైలట్ పరమ సునీల్ కుమార్, ఈఎంటీ ఆకాష్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, రక్తస్రావం కాకుండా ప్రథమ చికిత్స చేసి, అప్రమత్తంగా వ్యవహరించి క్షతగాత్రురాలిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నరసమ్మకు ప్రథమ చికిత్స అందించి, అవసరమైన పరీక్షలు నిర్వహించారు. సమయానికి స్పందించి ఆ మహిళ ప్రాణాలు కాపాడిన 108 వాహన పైలట్ పరమ సునీల్ కుమార్, ఈఎంటీ ఆకాష్‌లకు అనే కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు : ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు

**మణుగూరు, జూన్ 9(మనం న్యూస్):** ప్రభుత్వ ఐటిఐ లోని ప్రవేశాల కోసం మొదటి విడత ప్రవేశాల గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ ఐటిఐ కృష్ణ సాగర్ /మణుగూరు ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐ / ఏటీసీలలో మొదటి విడత ప్రవేశాల కోసం ఈనెల 8 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని కృష్ణసాగర్ /మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ఏటీసీలలో ఉన్న కోర్సులకు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కృష్ణ సాగర్ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్ కోర్స్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఎలక్ట్రిషన్,ఫిట్టర్, డీజిల్ మెకానిక్ కోర్సుల్లో ప్రవేశాలు కోరుతున్నట్లు తెలిపారు. కృష్ణ సాగర్ / మణుగూరు ఏటీసీలలో సి ఏన్ సి, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, వర్చువల్ ఎనాలసిస్ డిజైనర్ అండ్ ఫినేట్ ఎలిమెంట్ మెథడ్ కోర్సులలో ప్రదేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30లోగా ఆన్లైన్లో తమ దరఖాస్తులను అందజేయవలెనని తెలిపారు. పూర్తి వివరాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల కోసం నేరుగా ప్రభుత్వ ఐటిఐ కృష్ణసాగర్, మణుగూరుల లో సంప్రదించాలన్నారు. కృష్ణసాగర్ ఐటిఐ కోసం 6305949086, 9866463716,లకు, మణుగూరు ఐటిఐ కోసం 9848853255, 9492959511లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.



# ఆర్టీసీ కార్మిక వర్గ ఐక్యతకు నిరంతర కృషి

- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ ప్రారంభించాలి
- విలీనం కంటే ముందే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఆర్టీసీ రెగ్యులేషన్స్ సమూలంగా ఎత్తివేయాలి
- ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి
- అలవెన్స్‌ల పెంపుదల సర్క్యులర్‌ను విడుదల చేయాలి
- ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు, మెకానికల్ సదస్సు,
- వరంగల్ లో డ్రైవర్ల రాష్ట్ర సదస్సులను జయప్రదం చేయండి
- ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జనరల్ బాడీలో వీరాంజనేయులు, విఎస్ రావు






**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఆర్టీసీ కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలపడం కోసం నిరంతరం కృషి చేస్తామని,ఆర్టీసీ ఉద్యోగులకు నష్టం కలిగించే విధానాలను ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోదని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,విఎస్ రావు లు ప్రకటించారు. మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి హాల్ లో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ విస్తృతస్థాయి సమావేశంలో వీరాంజనేయులు,వజ్రాల శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య స్వాగత వచనాలు పలుకగా రీజియన్ సహాయ కార్యదర్శి కుడుదుల వెంకన్న సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.హాజరైన ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు.

వీరాంజనేయులు,విఎస్ రావు లు ప్రసంగిస్తూ,ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం పట్ల కార్మిక సంఘాల వైఖరులను గమనించాలన్నారు. 2013 వేతన సవరణ తర్వాత ఆర్టీసీ ఉద్యోగుల అలవెన్సుల పెంపుదల జరగలేదని,మూడు రోజుల సమ్మె తర్వాత యాజమాన్యంతో జరిగిన చర్చల్లో 80 శాతం అలవెన్సుల పెంపుదలకు అంగీకరించిన యజమాన్యం అందుకు సంబంధించిన సర్క్యులర్ వెంటనే విడుదల చేసి కార్మికులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు సాధించకుండా,ఆర్టీసీలో రెగ్యులేషన్స్ లో లేనటువంటి డిపోస్ఫర్ విధానాన్ని ఎత్తివేయాలని కోరకుండా ఆర్టీసీ కార్మిక సంఘాలు కార్మికుల్ని మభ్య పెట్టడం సరికాదన్నారు.ఆర్టీసీ కార్మిక సంఘాలకు చిత్తశుద్ధి ఉంటే ఇన్ని సంవత్సరాల కాలంలో ఉద్యోగ భద్రత ఎందుకు సాధించలేకపోయారో ఉద్యోగులు గమనించాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే కంటే ముందే పరిష్కరించాల్సిన అంశాలను వెంటనే పరిష్కరించాలని,సిసిఎస్,ప్రావిడెంట్ ఫండ్ సంస్థలకు ఆర్టీసీ యాజమాన్యం చెల్లించాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని వారి డబ్బులు వారు తీసుకునే అవకాశం లేనందున వెంటనే విశ్రాంత ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని,వేతన సవరణ అరియర్స్ ను ఆర్టీసీ ఉద్యోగులందరికీ వెంటనే చెల్లించాలని వారు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

**15న మెకానిక్ ల సదస్సు,జూన్ 18న మహిళా సదస్సులను జయప్రదం చేయండి**

కేటగిరీల వారీగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సేకరించేందుకుగాను జూన్ 15న ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర మెకానికల్ సదస్సు,జూన్ 18న ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర మహిళా సదస్సులను మరియు జూన్ 22న వరంగల్లు లో జరగనున్న రాష్ట్రస్థాయి డ్రైవర్ల సదస్సులను యూనియన్ల కు అతీతంగా ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పిలుపు నిచ్చారు. రీజియన్ లోని మణుగూరు, కొత్తగూడెం, ఖమ్మం డిపోలలో ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ ల నుండి ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానాల పట్ల ఆకర్షితులై యూనియన్‌లో చేరారు.

రీజియన్లో ని పని పరిస్థితులపై రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ నివేదిక ప్రవేశపెట్టగా కొత్తగూడెం డిపో నుండి బత్తుల నాగేశ్వరరావు, భద్రాచలం డిపో నుండి భూక్య బాలకృష్ణ,సత్తుపల్లి డిపో నుండి చింతలచెరువు వెంకట కృష్ణారెడ్డి,మధిర డిపో నుండి కుడుదుల వెంకన్న,ఖమ్మం డిపో నుండి గుగ్గిళ్ల రోశయ్య,ఇల్లందు డిపో నుండి జిల్లేపల్లి ఉపేంద్రా చారి,మణుగూరు డిపో నుండి తాటి సుధాకర్,కెవి రామారావు చర్చలలో పాల్గొన్నారు.

ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ రీజియన్ వ్యాప్తంగా ఉన్న స్థానిక కార్మిక సమస్యలు పరిష్కరించాలని రీజనల్ మేనేజర్ కు సమస్యలతో కూడిన మెమోరాండం అందించామని,సమస్యల పట్ల రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని వారు రీజినల్ మేనేజర్ ను కోరారు.రీజనల్ జనరల్ బాడీ జయప్రదం కై కృషి చేసిన అన్ని కమిటీలకు అభినందనలు తెలిపారు.జనరల్ బాడీ స్ఫూర్తితో యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాష్ట్ర కమిటీ కర్తవ్యాలను జయప్రదం చేయాలని కోరారు.

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయిన రోశయ్యకు చిరు సత్కారం ఖమ్మం డిపోలో కండక్టర్ గా పనిచేస్తూ, యూనియన్ డిపో కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపార్ట్ మెంటల్ టెస్ట్ రాసి ఆర్టీసీలో డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) గా నియామకం పొందిన గుగ్గిళ్ల రోశయ్యకు రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రీజయన్ కమిటీ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు వందన సమర్పణ తో ముగిసిన ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు,ప్రచార కార్యదర్శి పోరెడ్డి రవీందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జే. పద్మావతి,ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,నాయకులు హెచ్చు బసవయ్య,రీజియన్ మహిళా కన్వీనర్ డి.సరిత,నాయకులు కురవటి ప్రతాప్,యాసా నాగేశ్వరరావు,వి.రమేష్,మద్దెల బాబు, చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)మల్లికాంబ,పద్మ,విజయలక్ష్మి,కళ్యాణి,శాంత కుమారి,రూపవతి,సోడే లక్ష్మి,జీ.బాబు,ఆర్ఇవి కుమార్,బిఏఎన్ స్వామి,గుర్రం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం అట్టుకెక్కిన మంగళగూడెం..!

- దారుణమైన పారిశుధ్య పరిస్థితులు
- నిర్లక్ష్యానికి బలైందని ప్రజల తీవ్ర ఆగ్రహం
- వర్షాకాలంపై పెరుగుతున్న ఆందోళన





**ఖమ్మం రూరల్, జూన్ 9 (మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిన పరిస్థితి నెలకొంది. రోజుల తరబడి చెత్త సేకరణ జరగకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడంతో గ్రామం దుర్వాసనతో నిండిపోయిందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి స్టేజీలపై ప్రసంగాలు చేసే నాయకులే.. కనీస పారిశుధ్య సమస్యలపై మాత్రం దృష్టి పెట్టడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.ప్రతి వేదికపై అభివృద్ధి గురించి గొప్పగా మాట్లాడతారు కానీ గ్రామంలో పరిస్థితులు మాత్రం మారడం లేదు అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు ఉన్నత పాఠశాల సమీపంలో నిరుపయోగంగా ఉన్న బావి, అలాగే కాలువల్లో చెత్త పేరుకుపోవడం, మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల పరిసరాలు పూర్తిగా అస్వచ్ఛంగా మారాయని ప్రజలు వాపోతున్నారు. దుర్వాసనతో జీవనం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.వర్షాకాలంపై ఆందోళనవర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ తరహా పారిశుధ్య సమస్యలు ఉన్న గ్రామాల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. నీరు నిల్వ కావడం, కాలువలు మూసుకుపోవడం వల్ల దోమల పెరుగుదల జరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు భయాందోళన గురువుతున్నారు...

## బాలికపై లైంగిక ఘటనపై మాజీ ఎంపీ నామ ఆగ్రహం

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసేయడం అమానుషమని ఖండించారు. చిన్నారులపై ఇలాంటి పైశాచిక దాడులు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి అత్యంత కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేరస్తుల గుండెల్లో భయం పుట్టేలా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** బుధవారం ఉదయం 11.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటీ చైర్మన్ లతో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ,మండల, పట్టణ, గ్రామ, బూత్ కమిటీల ఏర్పాటు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై సమీక్షా ఉంటుందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, బ్లాక్, మండల,పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటీ చైర్మన్ లు అందరూ విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు.